జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 28, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



డాక్టర్ మన్మోహన్ సింగ్ జీకి ఆయన నివాసంలో నివాళులు అర్పించారు. ప్రధాని నరేంద్ర మోడి. మన దేశానికి మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను భారతదేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది.

# ఇదేం బోర్డు వెంకటేశా?

- కీలక నిర్ణయాలు చర్చించరా?
- పింక్ డైమండ్‌పై విజయసాయి ఆరోపణ నిజం చేస్తున్నారా?
- పరువునష్టం కేసును కొండెక్కించేస్తారా?
- ఆ 2 కోట్ల భక్తుల సొమ్ము ఎవరి నుంచి రికవరీ చేస్తారు?
- నెయ్యిలో పందికొవ్వు ఉందన్న ఈఓ ఆరోపణపై చర్చించరా?
- సిట్ విచారణపై పురోగతిని ఈఓ సభ్యులకు చెప్పారా?
- ధర్మారెడ్డి దారిలోనే కొత్త బోర్డు నడుస్తోందా?
- జగన్ జమానా తీర్మానాలు రద్దు చేసేందుకు భయమెందుకు?
- బడాబాబుల పెంట్‌హౌస్‌లపై చర్యలకు భయపడుతున్నారా?
- వాటిని స్వాధీనం చేసుకునేందుకు మొహమాటం ఎందుకు?
- అందులో మీడియా అధిపతి గెస్టుహౌస్ ఉందన్న మొహమాటమా?
- మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ వ్యాఖ్యలపై కేసు పెట్టారా? లేదా?
- మళ్లీ పాత నాయుడు గారికే అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఇచ్చేశారా?
- జీడిపప్పు..టీ.. బిస్కట్ల కోసమేనా బోర్డు భేటీలు?
- బాధ్యతలు, విధులేమిటో తెలియని సభ్యులు
- వాటి వివరాలు కూడా సభ్యులకు ఇవ్వరా?
- భక్తజనంలో వెల్లువెత్తుతున్న ఆగ్రహం

మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

టీటీడీ బోర్డులో స్థానం దక్కడమంటే ఆషామాషీ విషయం కాదు. అది దేవుడిచ్చిన అద్భుత అవకాశమన్నది భక్తకోటి భావన. భక్తుల సౌకర్యాలతోపాటు, భక్తులు చెల్లించే కానుకలు సద్వినియోగం అవుతున్నాయా? దుర్వినియోగం అవుతున్నాయా అని.. దగ్గర నుంచి పరిశీలించే ఒక సదవకాశం. పాత బోర్డులు తీసుకున్న మతిలేని నిర్ణయాలను రద్దు చేసి, భక్తులకు అనుకూలంగా వాటిని మార్చుకునే అవకాశం ఉన్న ఏకైక బోర్డు అది. మరి ఇప్పుడు అందులో కొలువుదీరిన మెంబర్లు, తమకు వచ్చిన అవకాశం వినియోగించుకుంటున్నారా? పాత పాలకమండలి తీసుకున్న అనేక అవకతవకల విధానాలపై చర్చించి కొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారా? అసలు మా బాధ్యతలు, విధులు, అధికారాలేమిటని నోరు తెరిచి నిలదీస్తున్నారా? లేక.. టీటీడీ పెట్టే జీడిపప్పు, పకోడి, తిరుమల లడ్డు, టీ, బిస్కెట్లు తిని..తమకు కోటా పెంచాలని అడిగి, మూతి తుడుచుకుని వచ్చేస్తున్నారా? అదీ ఇప్పుడు భక్తులు సంధిస్తున్న ప్రశ్నలు. వారిలో గూడుకట్టుకున్న సందేహాలు!

టీటీడీ పాలకవర్గం ఏర్పడిన తర్వాత జరిగిన రెండో సమావేశంలో ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోకపోవడంపై భక్తులు, టీడీపీ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. ప్రపంచంలోని వెంకన్న భక్తులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్న లడ్లలో పందికొవ్వు కలిపారన్న ఈఓ శ్యామలరావు ఆరోపణలపై.. సిట్ విచారణ పురోగతిని ఆయన బోర్డు సభ్యులకు




వివరిస్తారని భావించారు. ఇటీవల సిట్ బృందం ఈఓతో భేటీ అయి వివరాలు సేకరించిన విషయం తెలిసిందే. కానీ దానిపై అటు ఈఓ సభ్యులకు వివరించ లేదు. ఇటుసభ్యులు కూడా ఈఓను ప్రశ్నించలేదు. ఆ రకంగా కీలకమైన లడ్లలో కల్తీ అంశం చర్చను విజయవంతంగా విస్మరించారు. "ఇది చాలా కీలక అంశం. మేం బోర్డుమెంబర్లం కాబట్టి మీడియా వాళ్లు మమ్మల్ని ప్రశ్నిస్తుంటారు. సిట్ విచా రణ ఎంతవరకూ వచ్చిందని అడిగితే మేం ఏం చెప్పాలి? మాకు అధికారులు బ్రీఫ్ చేస్తేనే కదా మీడియాకు చెప్పగలిగేది. మాకే ఏమీ తెలియకపోతే మీడియాకు ఏం చెబుతాం" అని ఓ సభ్యుడు వ్యాఖ్యానించారు. గతంలో ఎన్నికల ముందు సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడుపై.. వైసీపీ ఎంపి విజయ సాయిరెడ్డి చేసిన పింక్‌డైమండ్ ఆరోపణను, అధికారులు నిజం చేసేలా ఉన్నారని బోర్డు సభ్యులొకరు వ్యాఖ్యానించారు. మిగతా.. 2లో

## ఆ అధికారిపై జంగా ఆగ్రహం?

టీటీడీలో ఒక కీలక అధికారి వ్యవహారశైలి అటు అధికారులు, ఇటు బోర్డు సభ్యులకూ ఆగ్రహంగా మారింది. సిఫార్సు లేఖలకు సంబంధించిన ప్రతిసారి మారుస్తున్న నిబంధనలపై ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వారానికి రెండు లెటర్లు ఆమోదించగా, ఈ అధికారి వచ్చిన తర్వాత వాటిని వారానికి ఒకటి ఆమోదిస్తున్న వైనం వారికి రుచించడం లేదు. అది కూడా ఎన్ని ఆమోదిస్తారన్న దానిపై స్పష్టత ఉండటం లేదట.

ఈ అస్తవ్యస్థ విధానంపై ఇటీవల అనంతపురం జిల్లాకు చెందిన ఒక ముఖ్య అధికారి, మరికొందరు అధికారులు కూడా ఆయనతో వాగ్వాదానికి దిగినట్లు ప్రచారం జరిగింది. గతంలో ధర్మారెడ్డి కూడా ఇలా వ్యవహరించలేదని గుర్తు చేస్తున్నారు. ఇటీవల ఓ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కుమార్తె పెళ్లి సందర్భంగా.. టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యేల లేఖలు తీసుకుని ఇచ్చినప్పటికీ, సదరు టీటీడీ అధికారి వాటిని తిరస్క రించారట. దానితో విధిలేక ఆ మాజీ సీఎస్.. అప్పటికప్పుడు 50 శ్రీవాణి టికెట్లు కొనుగోలు చేసి, దర్శనం చేసుకున్నారట.

తాజాగా గురువారం టీటీడీ బోర్డు సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి తన మిత్రులైన ఢిల్లీ ఐఏఎస్ అధికారి, మిగతా.. 2లో



సైలంట్‌గా సినిమా చూసి రాకుండా ఆ హంగామా ఎందుకు?

3లో



వైసీపీకి ఇంతియాజ్ గుడ్‌బై

2లో



శ్రీశైలం ప్రాజెక్టుపై ఏపీ పెత్తనం

3లో



గాలివీడు ఎంపీడీవో వైసీపీ నేతల దాడి

4లో



మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి సీఎం చంద్రబాబు నాయుడు నివాళు లర్పించారు.

# మాజీ ప్రధానికి సీఎం చంద్రబాబు నివాళి

- పలువురి నేతల సంతాపం

**న్యూఢిల్లీ/అమరావతి, మహానాడు:** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి సీఎం చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏపీలో పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "భారత ఆర్థిక వ్యవస్థకు నూతన దిశానిర్దేశం చేసిన దూరదృష్టి నాయకత్వం, విశాల దృష్టితో వ్యవహరించిన ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎప్పటికీ దేశ చరిత్రలో అజరామరంగా నిలిచిపోతారు. ఆయన నిశ్శబ్దం శక్తిగా మారిన గొప్ప నాయకుడు. ఆయన సద్విద్వానికి, నిబద్ధతకు ఈ జన్మంతా భారతదేశం రుణపడి ఉంటుంది," అని వ్యాఖ్యానించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని స్పీకర్ పేర్కొన్నారు. మిగతా.. 2లో

## నువ్వు పెంచిన విద్యుత్ ఛార్జీలపై నువ్వే ధర్నాలకు పిలుపివ్వడమేంటి జగన్?

- వైసీపీ ధర్నాలకు ప్రజల్లోనే కాదు... సొంత పార్టీలోనూ స్పందన లేదు
- ఉనికి కోసమే ఆందోళన పేరుతో వైసీపీ డ్రామాలాడుతోంది
- మా ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదు...ఈ మాటకు కట్టుబడి ఉన్నాం
- ఛార్జీల పెంపు పాపం జగన్‌దే...ఈ విషయం చిన్నపిల్లాన్ని అడిగినా చెప్తారు
- జగన్ విధ్వంసం చేసిన విద్యుత్ శాఖను సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకూ విద్యుత్ చార్జీలను పెంచనేలేదని, జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన చేసిన పాపాల కారణంగా విద్యుత్ చార్జీలు పెరిగాయని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. మిగతా.. 3లో

## డ్రైవర్ రహిత మెట్రో రైలు ట్రయల్ రన్

**చెన్నై :** డ్రైవర్ రహిత మెట్రోరైలు ట్రయల్ రన్ ప్రారంభమైంది. త్వరలో ఈ మెట్రో రైలు ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. చెన్నై మెట్రోరైల్ లిమిటెడ్ రెండో విడత ప్రాజెక్ట్ డ్రైవర్ రహిత మెట్రో రైళ్లు నడపాలని నిర్ణయించింది. ఈ విషయమై అధికారులు మాట్లాడుతూ డ్రైవర్ రహిత మెట్రోరైలు ట్రయన్ రన్ ప్రారంభించామన్నారు. గంటకు 10కి.మీ నుంచి 40 కి.మీ వేగంతో తొలివిడత ట్రయల్ రన్ జరుగుతుందని తెలిపారు.



## యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధికి చర్యలు

- అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సాధించేందుకు ప్రణాళికలు
- పారిశ్రామిక అవసరాల మేరకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు
- గ్రామీణ యువత ఉపాధి కోసం సెంచూరియన్ వర్సిటీతో ఒప్పందం
- మంత్రి లోకేష్ చొరవతో వేగవంతమైన స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ




## గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుపై దాడి చేసినవారిపై కఠిన చర్యలు

- ఎంపీడీఓకు మెరుగైన వైద్యం కల్పించండి
- అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**అన్నమయ్య జిల్లా,మహానాడు:** అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుపై దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, మండల పరిషత్ కార్యాలయంలోకి చొరబడి దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకొంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. విధి నిర్వహణలో ఉన్న జవహర్ బాబుపై దాడి చేయడం అప్రజాస్వామిక చర్య అనీ, ఇటువంటి దౌర్జన్యాలకు, రౌడీ చర్యలకు కూటమి ప్రభుత్వంలో తావు లేదని స్పష్టం చేశారు. గాలివీడు ఎంపీడీఓపై చోటు చేసుకున్న దాడి ఘటన గురించి అధికారులతో ఉప ముఖ్యమంత్రి చర్చించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 28, డిసెంబర్ 2024

## వైసీపీకి ఇంతియాజ్ గుడ్‌బై



**అమరావతి,మహానాడు:** వైసీపీని వీడుతున్నట్లు ఐఏఎస్ మాజీ అధికారి ఇంతి యాజ్ అహ్మద్ ప్రకటించారు. శుక్రవారం అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజా సేవ చేస్తానని ప్రకటించారు. ప్రజా సేవ కోసమే తాను ఐఏఎస్ నుంచి వీఆర్ఎస్ తీసుకుని, రాజకీయాల్లోకి వచ్చానని గుర్తు చేశారు. గత కర్నూలు నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానన్నారు.

# ఇదేం బోర్డు వెంకటేశా?

(మొదటిపేజీ తరువాయి..)

కోర్టుకు కట్టిన రెండు కోట్ల రూపాయలు ఎవరి నుంచి రికవరీ చేయాలి? మళ్లీ దానిపై కోర్టును ఆశ్రయించి విజయసాయరెడ్డిపై పరువునష్టం దావాను కొనసాగించాలా? వద్దా? అన్న అంశాన్ని అధికారులు అజెండాలో పెట్టకపోవడమే ఆశ్చర్యం. దీన్నిబట్టి వైసీపీ ఎంపి విజయసాయిరెడ్డి.. సీఎం చంద్రబాబుపై చేసిన పింక్‌డైమండ్ ఆరోప ణలను, ప్రస్తుత అధికారులు కూడా ధృవీకరిస్తున్నట్లే ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

కాగా తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు చేసిన తెలంగాణ మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్‌పై కేసు నమోదు విషయం, తాజా సమావేశంలో స్వయంగా చైర్మన్ ప్రస్తావించినట్లు సమాచారం. "నేను చెప్పిన తర్వాత కూడా ఎందుకు కేసు నమోదు చేయలేదు? బోర్డులో తీసుకున్న నిర్ణయం అమలుచేయాల్సిన బాధ్యత ఉంది కదా? " అని నిలదీయగా, అందులో కొన్ని రాజకీయపరమైన ఇబ్బందులున్నాయని, దానిపై ఏం చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని వచ్చే సమావేశంలో వెల్లడిస్తామని అధికారులు బదులిచ్చినట్లు సమాచారం.

### సీఎం పేరు చెబుతారేం?

కాగా బోర్డు సభ్యులను సీఎం పేరు చెప్పి బెదిరించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలపై, బోర్డు మెంబర్లు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మెంబర్ల కోటా, మాజీ మంత్రి శ్రీనివాగౌడ్‌పై కేసు అంశం ప్రస్తావనకు వచ్చిన సందర్భంలో అధికారులు.. ముఖ్యమంత్రితో చర్చించాల్సి ఉందని చెప్పినట్లు తెలిసింది. దానితో ఆగ్రహించిన సీనియర్ ఎమ్మెల్యే, బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రు.. ప్రతిదానికి సీఎం ఎందుకు ఇన్వాల్వ్ అవుతారు? మన బోర్డు ఉన్నది ఎందుకు.. చర్చించి నిర్ణయాలు తీసుకోవడానికే కదా? మీరు సీఎం గారి చెప్పి భయపెట్టాలని చూస్తే ఎలా' అని కన్నెర్ర చేసినట్లు సమాచారం.

### విధులు, అధికారాలేమిటో తెలియని సభ్యులు

టీటీడీ బోర్డులో మెంబర్లయితే అయ్యారు గానీ.. అసలు తమ విధులు, అధికారాలేమిటో ఒక్క సభ్యుడికీ తెలియకపోవడమే వింత. ఆ మేరకు అధికారులు కూడా, వారిని అలాంటి అయోమయంలోనే ఉంచుతున్నట్లు కనిపిస్తోంది. నిజానికి టీటీడీ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. వారికి టీటీడీ యాక్టు బుక్, ఎవరి పరిధి ఏమిటన్న ప్రచురణను అందచేస్తారు. ఆ ప్రకారంగా సభ్యులు దానిని అనుసరించి, బోర్డులో మాట్లాడుతుంటారు. కానీ కొత్త బోర్డులో సభ్యులకు అధికారులకు ఇప్పటిదాకా టీటీడీ యాక్టు బుక్ ఇవ్వకపోవడం బట్టి.. సభ్యులను అధికారులు పెద్దగా సీరియస్‌గా తీసుకోవడం లేదని అర్ధమవుతుంది.

"అసలు మా అధికారాలేంటో, ఆఫీసర్ల పరిధి ఏంటో తెలియదు. మాకు ఇప్పటిదాకా ఎవరూ చెప్పలేదు. దానికి సంబంధించిన నోట్స్ ఏమైనా ఉన్నాయో లేవో కూడా తెలియదు. అందువల్ల మా పరిస్థితి కత్తిలేకుండా యుద్ధానికి వెళ్లినట్లుంది. దానితో ఆఫీసర్లు చెప్పినదానినే వినాల్సి వస్తుంది. రెండు మీటింగులైన తర్వాత మాకు డైరీలయితే ఇచ్చారు కానీ టీటీడీ యాక్టు బుక్ ఇవ్వలేదు. మా పరిస్థితి చూస్తే పకోడి, జీడిపప్పు, టీ తాగడానికి అంత దూరం నుంచి వచ్చినట్లుంద"ని బోర్డు సభ్యుడొకరు వాపోయారు.

## ఆ అధికారిపై జంగా ఆగ్రహం?

(మొదటిపేజీ తరువాయి..)

మరికొందరితో దర్శనం చేసుకుంటానని ఆ అధికారికి లేఖ ఇచ్చారట. అయితే బోర్డు సభ్యులకు 15 రోజులకు ఒకసారి మాత్రమే ఇస్తామని చెప్పి, ఆయన లేఖను తిరస్క రించారట. దానితో జంగా సదరు అధి కారిపై విరుచుకు పడ్డారట. వాగ్వా వాదానికి దిగారట. చివరకు రాత్రి 9 గంటలకు దర్శనం కల్పిస్తున్నట్లు ఎస్ఎంఎస్ వచ్చిందట. సదరు అధికారి వ్యవహారశైలి ఏమాత్రం గౌరవప్రదంగా లేదన్న వ్యాఖ్యలు అన్ని వర్గాల్లోనూ వినిపిస్తుండటమే విశేషం.

## ఈఓ, జెఈఓ విచక్షణాధికార కోటా ఎంత?

దర్శనాలకు సంబంధించి ఎమ్మెల్యే, ఎంపి, ఐపిఎస్, ఐఏఎస్ అధికారులకు కోటా నిర్దేశించిన క్రమంలో.. అసలు ఈఓ-జేఈఓలకు ఉన్న విచక్షణాధికార కోటా ఎంత? వారు ప్రతిరోజూ ఎన్ని టికెట్లు ఇవ్వవచ్చు? అన్న చర్చకు తెరలేచింది. "టీటీడీ యాక్టు ప్రకారం ఈఓ అనే అధికారి ప్రభుత్వాధికారి అయినప్పటికీ, బోర్డు చెప్పినట్లే నడుచుకోవాలి. బోర్డుకే జవాబుదారి. అంటే వాళ్లకేమీ ప్రత్యేకాధికారాలు ఉండవు. మరి సభ్యులకు లేని విచక్షణాధికార కోటా వారికెందుకు? అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. ఎమ్మెల్యేలు, బోర్డు సభ్యులు ఎంతమందికి సిఫార్సు లేఖలు ఇస్తున్నారన్న వివరాలు వెల్లడిస్తున్న అధికారులు.. ఈఓ, జేఈఓ విచక్షణాధికారాల కింద ఎంత మందికి టికెట్లు ఇస్తున్నారో ఎందుకు వెల్లడించరు? వాళ్లేమీ బోర్డు కంటే ఎక్కువ కాదు కదా? అని బోర్డు సభ్యులు ప్రశ్నిస్తున్నారు.

అయితే ఒక్క సీఎంఓకు మాత్రమే ఏడాది పొడవునా ఎన్ని లెటర్లయినా ఇచ్చే విచక్షణాధికారం కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతోంది.

# మళ్లీ ఆ నాయుడుగారికే కాంట్రాక్టు ఇచ్చారా?

కాగా తిరుమలపై వివిధ సేవలందించేందుకు ప్రైవేట్ అవుట్ సోర్సింగ్ కంపెనీలకు పనులు అప్పగిస్తుంటారు. దాదాపు 15 ప్రైవేట్ అవుట్ సోర్సింగ్ కంపెనీలు వివిధ విభాగాల్లో పనిచేస్తుంటాయని చెబుతున్నారు. వీటిలో కొండపై వ్యవహారాలకు సంబంధించి తరచూ మాట్లాడే ఓ బీజేపీకి నేతకు సైతం, కంపెనీలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కాగా జగన్ విపక్షనేతగా ఉన్నప్పుడు ఒక నాయుడుగారికి చెందిన అవుట్‌సోర్సింగ్ కంపెనీకి.. ఎలాంటి టెండర్లు లేకుండా టీటీడీతోపాటు విజయవాడ కనకదుర్గ, అన్నవరం, సింహాచలం, శ్రీశైలం దేవాలయాల్లో అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ఇచ్చారంటూ ఆరోపణలు చేశారు.

ఆయన సీఎం అయిన తర్వాత సదరు నాయుడు గారికి టీడీపీ సర్కారు ఇచ్చిన అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టులను రద్దు చేశారు.

అయితే విచిత్రంగా కొద్దినెలల తర్వాత, టీటీడీలో మళ్లీ ఆయనకే కాంట్రాక్టు పునరద్ధరించడంపై ఆశ్చర్యం వ్యక్తమయింది. దానికి తిరుపతికి చెందిన ఓ బీజేపీ నేత చేసిన లాబీయింగ్ కారణమన్న ప్రచారం జరిగిన విషయం తె లిసిందే. అయితే ఇప్పుడు కూడా మళ్లీ సదరు నాయుడు గారి కంపెనీకే..అవుట్‌సోర్సింగ్ కంపెనీ పనులు కట్టబెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. సదరు నాయుడు గారి కంపెనీ పనుల నాణ్యత బాగుంటుందని, అయితే రేటు మాత్రం మిగిలిన కంపెనెలకంటే అధికంగా ఉంటుందన్న ప్రచారం మార్కెట్‌లో లేకపోలేదు.

అసలు బోర్డు సమావేశం అజెండాను తమకు, రెండు మూడు రోజుల ముందే ఇవ్వడంపై సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పైగా అది కూడా ఇంగ్లీషులో ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సహజంగా బోర్డు అజెండా కాపీలు తెలుగు, ఇంగ్లీషులో సభ్యులకు పంపిణీ చేస్తుంటారు. ఉత్తరాదివారితోపాటు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నందున వారికి ఇంగ్లీషు కాపీలిచ్చి, తెలుగువారికి తెలుగు కాపీలు ఇస్తుండటం సంప్రదాయంగా వస్తుంది. అయితే కొత్త బోర్డు ఏర్పడిన తర్వాత జరిగిన రెండు సమావేశాలకూ, ఇంగ్లీషు ప్రతులే ఇవ్వడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

### బోర్డు ఉన్నప్పుడు ర్యాటిఫికేషన్లు ఎందుకు?

సహజంగా బోర్డు లేనప్పుడు టీటీడీలో జరిగిన వివిధ పనులకు సంబంధించిన బిల్లుల ఆమోదం వ్యవహారం, అధికారుల పరిధిలోనే ఉంటుంది. కానీ బోర్డు ఏర్పడి రెండు నెలలయినప్పటికీ, ఇంకా బిల్లుల ర్యాటిఫికేషన్ కోసం బోర్డుకు పంపించడంపై చైర్మన్ సహా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తొలి సమావేశంలో కూడా అంతకుముందు జరిగిన బిల్లుల ర్యాటిఫికేషన్‌ను బోర్డు ఆమోదించగా, తాజాగా దాదాపు 60 బిల్లుల ర్యాటిఫికేషన్ బోర్డులో పెట్టినట్లు సమాచారం. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన చైర్మన్.. బోర్డు ఉన్నప్పుడు ర్యాటిఫికేషన్ ఏంటి? ఇకపై ఇలాంటి విధానాలు అంగీకరించేది లేదని హెచ్చరించారట. నిజానికి బోర్డు లేనప్పుడు జరిగిన పనుల ర్యాటిఫికేషన్‌ను కొత్త బోర్డులో పెట్టకూడదని, అది అధికారులు అప్పట్లో తీసుకున్న నిర్ణయం కాబట్టి.. వారే దానికి బాధ్యత వహించాలని బోర్డు మాజీ సభ్యుడొకరు వ్యాఖ్యానించారు.

### బడా బాబులకు భయపడ్డారా?

తిరుమలపై ప్రైవేటు వ్యక్తులు నిర్మించిన గెస్ట్‌హౌస్‌లపై నిర్మించిన పెంట్‌హౌస్‌లను.. టీటీడీ స్వాధీనం చేసుకునే అంశంపై బోర్డు భయపడినట్లు, తాజా సమావేశం స్పష్టం చేసింది. 15 మంది బడాబాబులకు.. గత పాలకవర్గం అడ్డగోలుగా ఇచ్చిన అనుమతులను రద్దు చేసే అధికారాన్ని, కొత్త బోర్డు ఎందుకు వినియోగించుకోలేదన్నది ప్రశ్న. నిజానికి గత పాలకమండలి, గెస్టుహౌస్‌లు నిర్మించేవారికి పైన ఒక పెంట్‌హౌస్ నిర్మించుకుని, వాటికి ఏడాది పొడవునా వారికే వదిలేసేలా నిబంధన రూపొందించింది. అదేమీ రాజ్యాంగం కాదు. వాటిని మార్చుకునే అవకాశం బోర్డుకు ఎప్పటికీ ఉంటుంది. కానీ వాటిని టీటీడీ స్వాధీనం చేసుకునే అధికారం ఉన్నప్పటికీ, వారి జోలికి వెళ్లేందుకు బోర్డు భయపడటమే వింత. బహుశా ఇందులో ఇద్దరు టీవీ చానెళ్ల యజమానులతోపాటు, చెన్నై, బెంగళూరుకు చెందిన బిగ్‌షాట్స్ ఉన్నందున.. బోర్డు వారికి జోలికి వెళ్లేందుకు, భయపడినట్లు స్పష్టమవుతోంది. పైగా చైర్మన్ కూడా స్వయంగా ఒక టీవీ చానెల్ అధిపతి కావడం ప్రస్తావనార్హం.

ఈ విషయంలో టీడీపీకి చెందిన సభ్యులతోపాటు.. నిరంతరం టీటీడీ అంశాలపై ఎలుగెత్తే బీజేపీ సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి కూడా, ఇప్పటిదాకా పెదవి విప్పకపోవడమే ఆశ్చర్యం. అలాగే కొండపై విశాఖ స్వామి నిర్మించిన మఠం నిర్మాణంపై, నానా యాగీ చేసిన జనసేన నేత కిరణ్ రాయల్ కూడా.. ఈ బాబులు కట్టుకున్న పెంట్‌హౌస్‌లను టీటీడీ స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేయకపోవడమే ఆశ్చర్యం.

## కమిటీలు ఏవీ?

**టీటీడీ బోర్డు ఏర్పడిన తర్వాత వివిధ విభాగాలకు కమిటీలు నియమిస్తుంటారు. కానీ బోర్డు ఏర్పడి ఇన్నిరోజులయినప్పటికీ.. ఇప్పటివరకూ అధికారులు కమిటీలపై కసరత్తు ప్రారంభించకపోవడంపై, సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీనితో చైర్మన్ చొరవ తీసుకుని, ఈ వారంలో తానే కమిటీలు వేస్తానని స్పష్టం చేసినట్లు సమాచారం. సభ్యులను డమ్మీ చేసేందుకే అధికారులు ఇవన్నీ చేస్తున్నట్లు కనిపిస్తోందన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.**

# మాజీ ప్రధానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళి





(మొదటిపేజీ తరువాయి..)

### దేశాన్ని ఆర్థికంగా కొత్తపుంతలు తొక్కించిన నేత: పవన్ కల్యాణ్

భారత దేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దివంగతులయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. భారత దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యులలో ఒకరు శ్రీ మన్మోహన్ సింగ్. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, యూజీసీ ఛైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. మన్మోహన్ సింగ్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తున్నానని ఒక ప్రకటనలో పవన్ పేర్కొన్నారు.

### మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం: ఎంపి కేశినేని శివనాథ్

ప్రధానమంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గానే కాకుండా ఆర్థికవేత్తగా దేశానికి డాక్టర్ మన్మోహన్ సింగ్ అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయం. దేశానికి మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. శుక్రవారం ఢిల్లీలోని మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ నివాసంలో ఆయన పార్థివదేహానికి కేశినేని నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ సతీమణి గురుశరణ్ కౌర్ తో పాటు కుటుంబ సభ్యులకు ఎంపి కేశినేని శివనాథ్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### అమూల్యమైన సేవలు అందించారు: తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి

మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన రాజకీయం, ఆర్థిక రంగాలలో దేశానికి చేసిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

### పాలనలో తనదైన ముద్ర వేసిన సింగ్: కొలుసు పార్థసారథి

మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రణాళిక సంఘం డెప్యూటీ చైర్మన్‌గా, ఆర్థిక మంత్రిగా, అనంతరం సుదీర్ఘ కాలం ప్రధాన మంత్రిగా ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంతోపాటు ఉపాధి హామీ పథకం, ఆర్టీఐ వంటి చట్టాలను చేసి ప్రభుత్వ పా లనలో సైతం ప్రత్యేకతను చాటుకున్నారు. వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియ చేస్తున్నాం. హృదయ పూర్వక నివాళులు అర్పిస్తున్నాం.

### ఆర్థిక సంస్కరణల పితామహు: మంత్రి కొల్లు రవీంద్ర

మన్మోహన్ సింగ్ మరణంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్థిక సంస్కరణల పితామహుడుగా గుర్తింపు పొందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం బాధాకరం... ఆర్థిక మంత్రిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలు దేశానికి అందించిన సేవలు అనితర సాధ్యమని రవీంద్ర పేర్కొన్నారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి బాధాకరం: కింజరాపు అచ్చెన్నాయుడు

దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ చరిత్రలో నిలిచిపోతారు. పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ గారి మృతి తీరని లోటు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన ఆర్థిక సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

మాజీ ప్రధాని, రాజనీతిజ్ఞుడు, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా ఆయన జాతి కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు.

### గొప్ప రాజనీతిజ్ఞుని కోల్పోయాం: మంత్రి వాసంశెట్టి సుభాష్

మన్మోహన్ సింగ్ మరణం పట్ల మంత్రి సుభాష్ ప్రగాఢ సంతాపం తెలిపారు. భారత ప్రధాని ఆర్థిక మంత్రిగా, రిజర్వు బ్యాంక్ గవర్నర్ గా, ఆర్థిక వేత్తగా, భారతదేశ ప్రజలకు నిస్వార్థంగా, నిజాయితీగా ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు.

### ఢిల్లీ వెళ్ళిన యలమంచిలి శివాజీ

మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ అంత్యక్రియలో పాల్గొనడానికి శుక్రవారం రాజ్యసభ మాజీ సభ్యుడు యలమంచిలి శివాజీ ఢిల్లీ వెళ్లారు. మన్మోహన్ సింగ్‌తో పాటు డాక్టర్ శివాజీ రాజ్యసభ సభ్యులుగా కొనసాగారు. అప్పట్లో రాజ్యసభలో ఇరువురు పక్కపక్క సీట్లలో కూర్చునేవారు. దీంతో మన్మోహన్ సింగ్‌కు డాక్టర్ శివాజీ ఆప్తమిత్రుడుగా కొనసాగుతూ వచ్చారు. వాజ్‌పాయ్ ప్రధానిగా ఎన్డీఏ ప్రభుత్వం



అధికారంలో ఉన్న సమయంలో గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో మూడుసార్లు జరిగిన సెమినార్లలో మన్మోహన్ సింగ్ పాల్గొన్నారు. అప్పట్లో మూడుసార్లు గుంటూరులోని డాక్టర్ యలమంచిలి శివాజీ ఇంటిలోనే మన్మోహన్ సింగ్ బస చేశారు. ఈ విధంగా డాక్టర్ యలమంచిలి శివాజీతో ఆప్త మిత్రునిగా కొనసాగారు.

### ఆర్థిక సంస్కరణల ఆద్యుడికి ఘన నివాళి

ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, భరత మాత గర్వించదగ్గ బిడ్డ, భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘన నివాళి అర్పిస్తున్నా. ఆర్థిక శాఖ మంత్రిగా, ఆర్థిక మంత్రిత్వ సలహాదారుడిగా ఆయన తీసుకున్న సంస్కరణలు, నిర్ణయాలు పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు తోడ్పడ్డాయి. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిది. విద్యా ప్రతిభతో ప్రారంభమైన ఆయన ప్రయాణం, చారిత్రాత్మక ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశ ఆర్థిక పురోగతికి ప్రేరణనిచ్చింది. ఆయన మృతి దేశానికి తీరని లోటు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### దేశానికి అందించిన సేవలు మరువలేం: ఆర్థిక మంత్రి పయ్యావుల

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సంతాపం వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన ఘనత మన్మోహన్ సింగ్‌దే. ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేమన్నారు. ఆర్బీఐ గవర్నరుగా, ఆర్థిక శాఖ మంత్రిగా.. ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు.

### మన్మోహన్ సింగ్‌ది చెరగని ముద్ర: చీఫ్ విప్ జీవీ

దివాలా అంచుల నుంచి ఆర్థిక రంగాన్ని కాపాడడంతోపాటు తిరిగి అభివృద్ధిలో పరుగుపెట్టించడం, ఆ ఫలాలు ప్రజలకు చేరవేయడం ద్వారా దేశాభివృద్ధి ప్రయాణంపై మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ చెరగనిముద్ర వేశారన్నారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మరికొద్ది రోజుల్లోనే ప్రపంచంలోనే మురీడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ పరుగులు తీస్తోందంటే అందుకు బీజం వేసింది మన్మోహన్ సింగ్ అంటూ ఘన నివాళులు అర్పించారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 28, డిసెంబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్




మార్చి 1 న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న,
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 28, డిసెంబర్ 2024



పులివెందుల విజయ గార్డెన్స్‌లో జరిగిన సంగీత, అహ్మద్‌ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

## సైలంట్‌గా సినిమా చూసి రాకుండా
# ఆ హంగామా ఎందుకు?

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై తమ్మారెడ్డి సంచలన వ్యాఖ్యలు
- నాలుగు కార్లలో వెళ్లాలని, రోడ్ షో చేయాలని అనుకోవడమే ఇలాంటి వాటికి కారణమన్న తమ్మారెడ్డి
- గతంలో చిరంజీవి, బాలకృష్ణ వంటివారు హడావుడి లేకుండా అభిమానులతో కలిసి చూశారన్న నిర్మాత
- కలెక్షన్లతో కాకుండా పెర్ఫార్మెన్స్ పరంగా తెలుగు వారికి గర్వకారణంగా నిలవాలని హీరోలకు సూచన
- సైలెంట్‌గా సినిమా చూసి వస్తే ఈ ఘటన జరిగి ఉండేది కాదు
- హీరోలు కూడా మనుషులేనని అనుకుంటే ఇలాంటి ఘటనలు జరగవన్న భరద్వాజ
- టికెట్ రేట్లు పెంచి ప్రజల మీద భారం వేస్తున్నారు



హైదరాబాద్: ఏ అంశంపైనయినా తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా.. నిర్భయంగా వ్యక్తం చేసే ప్రముఖ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ, సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనపై చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఇప్పటివరకూ ఈ అంశంపై మౌనంగా ఉన్న తమ్మారెడ్డి.. తాజాగా తన అభిప్రాయం వెల్లడించారు.

పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ స్పందించారు. హీరోలు ఎక్కడికి వెళ్లినా నాలుగు కార్లలో వెళ్లాలని, రోడ్ షో చేయాలని భావిస్తున్నారని, ఈ మధ్య కాలంలో ఇలాంటివి సర్వ సాధారణంగా మారిపోయాయని విమర్శించారు. సైలెంట్‌గా వెళ్లి సినిమా చూసి వచ్చేస్తే ఇలాంటి ఘటనలు జరగడానికి ఆస్కారం ఉండదని అభిప్రాయపడ్డారు.

గతంలో చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ వంటి స్టార్ హీరోలు కూడా అభిమానులతో కలిసి సినిమాలు చూసేందుకు వెళ్లేవారని, కాకపోతే వారు తగిన జాగ్రత్తలు తీసుకునే వారని గుర్తుచేశారు. వారు సైలెంట్‌గా ఏదో ఒక మల్టిప్లెక్స్‌కు వెళ్లి సినిమా చూసేవారని, బయటకు వచ్చే సమయంలో అక్కడున్న వారితో కాసేపు ముచ్చటించేవారని తెలిపారు. సింగిల్ స్క్రీన్ థియేటర్‌కు వెళ్లాల్సి వచ్చినా ఇదే ఫాలో అయ్యేవారని తెలిపారు.

సోషల్ మీడియా వల్ల ఏ హీరో ఎక్కడ ఉంటున్నాడన్న విషయం ఇప్పుడు అభిమానులకు తెలిసిపోతోందని తమ్మారెడ్డి అన్నారు. దీంతో వారిని చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నట్టు చెప్పారు. ఫ్యాన్స్, ప్రజా శ్రేయస్సు కోసం కూడా హీరోలు ఆలోచించాలని సూచించారు. హీరోలు ఎంత అడిగితే అంత ఇవ్వడానికి నిర్మాతలు కూడా సిద్ధమవుతున్నారని తెలిపారు.

దీంతో టికెట్ రేట్లు పెంచి ప్రజల మీద భారం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్షన్ల పరంగా కాకుండా పెర్ఫార్మెన్స్ పరంగా తెలుగు వారికి గర్వకారణంగా నిలవాలన్న విషయాన్ని హీరోలు అర్థం చేసుకోవాలని కోరారు. హీరోలు కూడా సాధారణ మనుషులేనని భావిస్తే ఇలాంటి హడావుడి ఉండదని తమ్మారెడ్డి అభిప్రాయపడ్డారు.

# శ్రీశైలం ప్రాజెక్టుపై ఏపీ పెత్తనం

- శ్రీశైలం ప్రాజెక్టులో ఉన్న నీటిని వాడుకోవాలని చూస్తోంది.
- తెలంగాణకు రావాల్సిన మూడు అనుమతులను ఏపీ ప్రభుత్వం ఆపింది
- బిఆర్ఎస్ హయాంలోనే పాలమూరు,రంగారెడ్డి ట్రయల్ రన్ పూర్తి
- తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు సమన్వయంతో ఉండాలి
- క్యాబినెట్ మొత్తం ప్రధానమంత్రిని కలుస్తారా అనేది తేల్చుకోండి
- మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్: పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నీళ్లు వచ్చే పరిస్థితి లేదని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. పాలమూరు, రంగారెడ్డి ద్వారా 12 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇవ్వడం లేదు. డీపీఆర్ కేంద్ర ప్రభుత్వం వెనక్కి ఇచ్చింది. బిఆర్ఎస్ హయాంలోనే పాలమూరు,రంగారెడ్డి ట్రయల్ రన్ పూర్తి అయింది.

ఏపీ ప్రభుత్వం పాలమూరు,రంగారెడ్డిపై కృష్ణా ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లాకు చెందినవాడు. పాలమూరు పేరు చెప్పుకుని డబ్బులు తెచ్చుకుని, జిల్లాను ఉమ్మడి రాష్ట్రంలో ఎండబెట్టారు. పాలమూరు జిల్లా నుండి 14 లక్షల మంది వలసలు వెళ్లారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పంపిన డీపీఆర్ కు పర్యావరణ శాఖ అనుమతులు ఇచ్చింది.

నాగార్జున సాగర్ ఎగువున ఉన్న 45 టీఎంసీలు తెలంగాణ వాడుకోవాలని తీర్పు ఉంది. 90 టీఎంసీల నికర జలాలు తెలంగాణకు ఉన్నాయి. కృష్ణా ట్రిబ్యునల్‌లో ఏపీ ప్రభుత్వం తప్పుడు ఫిర్యాదులు చేసింది. తెలంగాణకు రావాల్సిన మూడు అనుమతులను ఏపీ ప్రభుత్వం ఆపింది. పాలమూరు,రంగారెడ్డి పూర్తి అయితే జిల్లా సస్యశ్యామలం అవుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉండి పాలమూరు జిల్లాను దత్తత తీసుకుని ఏం చేయలేదు. తెలంగాణ,ఏపీ రాష్ట్రాలు సమన్వయంతో ఉండాలి

ప్రధాని మోదీ పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టుపై పెత్తనం చేయాలని ఏపీ ప్రభుత్వం చూస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టులో ఉన్న నీటిని తాము వాడుకోవాలని ఏపీ ప్రభుత్వం చూస్తోంది. పాలమూరు,రంగారెడ్డి ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పాలి. ఏపీ ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలి.



పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని మోదీని సీఎం రేవంత్ రెడ్డి అడగాలి.

మహబూబ్ నగర్,రంగారెడ్డి నల్గొండ జిల్లాలకు పాలమూరు రంగారెడ్డి ద్వారా నీళ్లు వస్తాయి. ప్రభుత్వం కక్షసాధింపులు బంద్ చేసి, పరిపాలనపై దృష్టి పెట్టాలి. యాదాద్రి టెంపుల్ లో

కొద్ది దూరం ఉన్న బ్రిడ్జిని సంవత్సరం నుండి పూర్తి చేయడం లేదు. క్యాబినెట్ మొత్తం ప్రధానమంత్రిని కలుస్తారా అనేది తేల్చుకోండి.

### పాలమూరు,రంగారెడ్డిపై అఖిలపక్షాన్ని తీసుకువెళ్లాలి

పాలమూరు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరు. ఎవరి ప్రభుత్వంలో మేలు జరిగిందో పాలమూరు ప్రజలు గమనించాలి. పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు కోసం రైతు సంఘాలతో కలిసి ఆందోళనలు చేస్తాము. త్వరలోనే ఉమ్మడి పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టుపై ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ నేతలతో కలిసి కార్యాచరణ చేపడతాము.




అంబేద్కర్ కోనసీమ జిల్లా బండారులంక గ్రామానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ మాడా రాము, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కేరికేచెర్ గీసి తన అభిమానాన్ని చాటుకున్నాడు.ఆయన మృతికి పలువురు కళాకారులు సంతాపం తెలిపారు.



డాక్టర్ మన్మోహన్ సింగ్ జీకి ఆయన నివాసంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళులు అర్పించారు.



మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జగ్గయ్యపేటశాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





## మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి
# సోనియా, రాహుల్ గాంధీ ఘన నివాళి

- మన్మోహన్‌కు సోనియా రాహుల్ నివాళి

ఢిల్లీ: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ "మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా అపార మైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి.

వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను" అని అన్నారు.

అలాగే, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు ఆమె ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకుని ఘన నివాళులర్పించారు.

మీడియాతో రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ..మన్మోహన్ సింగ్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసే వారని చెప్పుకొచ్చారు.

ఆర్థిక రంగంలో అనేక విషయాలపై ఆయనకు చాలా పరిజ్ఞానం ఉందని పేర్కొన్నారు. ఇకపోతే, మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పని చేశారని గుర్తు చేశారు.

## నువ్వు పెంచిన విద్యుత్ ఛార్జీలపై
# నువ్వే ధర్నాలకు పిలుపివ్వడమేంటి జగన్?

(మొదటిపేజీ తరువాయి..)

22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉన్న రాష్ట్రాన్ని 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది వైసీపీ ప్రభుత్వానికి నాటి టీడీపీ ప్రభుత్వం అప్పగించిందన్నారు.

2014 నుంచి 2019 వరకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క రూపాయి కరెంట్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కానీ 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న ప్రజలపై రూ.35 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపడమే కాకుండా రూ.1.20 లక్షల కోట్ల నష్టాన్ని విద్యుత్ శాఖలో తెచ్చిపెట్టారన్నారు. గుట్టుచప్పుడు కాకుండా డిస్కంల ద్వారా ప్రజలపై భారం వేయండని ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపారన్నారు.

సాధారణంగా ఈఆర్సీకి పంపిన 90 రోజుల్లోపు ట్రూప్ అప్ చార్జీలు ఆమోదం పొందాలని...కానీ 2024 మే వరకు కూడా ట్రూప్ అప్ చార్జీలను వాయిదా వేస్తూ వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈఆర్సీ నుంచి ఆమోదం పొందిన ట్రూప్ అప్ చార్జీలు నేడు ప్రజలపై భారంగా పడుతున్నాయని వివరించారు. ప్రతీ ఏటా విద్యుత్ వినియోగం సగటున 6 శాతం పెరుగుతుందని, పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్లు ఉత్పత్తిని కూడా పెంచాల్సి ఉంటుందని వివరించారు.

దీన్ని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వీటీపీఎస్, కృష్ణపట్నం జెన్కో ప్లాంట్ల సామర్థ్యాన్ని విస్తరించామన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి వాటిని పూర్తి చేయలేకపోయారన్నారు. అంతేకాకుండా జగన్ రెడ్డి చేసిన పెద్ద పొరపాటు పీపీఏలను రద్దు చేయడమని, పీపీఏల రద్దు కారణంగా 8 వేల మెగావాట్ల వరకు విద్యుత్‌ను ఏపీ కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఆ 8 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను సీఎం చంద్రబాబు తిరిగి అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు.

కేవలం సీఎం చంద్రబాబుకు పేరు వస్తుందన్న అక్కసుతోనే జగన్ రెడ్డి నాడు పీపీఏలను రద్దు చేశారన్నారు. పీపీఏలను రద్దు చేయడం కారణంగా విదేశీ బ్యాంకర్లు, పెట్టుబడిదారులు కేంద్రానికి ఫిర్యాదు చేశారని, ఈ కారణంగా విద్యుత్ వినియోగించుకోకపోయినా డబ్బు చెల్లించాల్సి వచ్చిందన్నారు. మరోవైపు జగన్ తన కమీషన్ల కక్కుర్తి కోసం ఎక్కువ రేటు కు విద్యుత్ కొనుగోలు చేశారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో కనీసం ఒక్క మెగావాట్ కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేదన్నారు.

రాష్ట్రానికి జగన్ చేసినంత నష్టాన్ని ఏ ఏ రాజకీయ నాయకుడూ చేయలేదని దుమ్మెత్తి పోశారు. విద్యుత్ వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత జగన్ కోల్పోయారన్నారు. విద్యుత్ చార్జీలపై జగన్ మోహన్ రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం మరో తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాలకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. కృష్ణపట్నం విద్యుత్ ప్లాంట్‌కు నాసిరకం బొగ్గును సరఫరా చేశారని, నాలుగు లక్షల టన్నులు కృష్ణపట్నం ప్లాంట్ కోసం కొనుగోలు చేస్తే.. దానిలో లక్ష టన్నులు నాసిరకం కొనుగోలు చేశారని ఆరోపించారు.

నాసిరకం విద్యుత్ కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందుకు సంబంధించిన వారిపై విచారణకు ఆదేశిస్తామని తేల్చి చెప్పారు. విద్యుత్ శాఖకు అందించిన సేవలకు సన్మానం చేయాలని జగన్ అంటున్నారని, ప్రజలు ఇప్పటికే 11 సీట్లు ఇచ్చి జగన్‌ను ఘనంగా సన్మానించారన్నారు. జగన్ మోహన్ రెడ్డిపై కార్యకర్తలే తిరగబడే పరిస్థితిని తెచ్చుకున్నారన్నారు. కాంట్రాక్టు పనులు చేయించి బిల్లులు ఎగ్గొట్టారన్నారు. వైసీపీ కార్యకర్తలే జగన్ రెడ్డిపై తిరగబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తన ఐదేళ్ల పాలనలో 10 సార్లు విద్యుత్ చార్జీలను జగన్ పెంచారని గుర్తు చేశారు.

నాడు జగన్ తెచ్చిన పాలసీలను చూసి ఒక్కరూ కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాలేదని, విద్యుత్ వ్యవస్థకు రూ.1.29 లక్షల కోట్లు మేర అప్పులు చేశారని విమర్శించారు. ప్రజలపై కరెంటు బిల్లు రూపంలో ఒక్క రూపాయి కూడా భారం వేయబోమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

జగన్ తప్పులతో నాశనమైన విద్యుత్ వ్యవస్థను చంద్రబాబు సరిదిద్దుతున్నారన్నారు. ప్రజల్లో ఉనికి కోల్పోయిన వైసీపీ ధర్నాలు చేస్తోందని, వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మరన్నారు. ధర్నాల్లో పాల్గొనాలని జగన్ ఇచ్చిన పిలుపునకు ప్రజల్లోనే కాకుండా, సొంత పార్టీలో కూడా స్పందన లేదన్నారు.

4
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 28, డిసెంబర్ 2024

# విద్యుత్ ఛార్జీల పాపం ముమ్మాటికీ జగన్‌దే

● **రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అమరావతి:** జగన్ అసమర్థత, అవినీతి వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, ఆయన తుగ్లక్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపు భారం పాపం ఎవరిదో తేలుద్దాం... దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తన పార్టీ ఉనికి కోసం జగన్ సరికొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు. రూ.17 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం పెంచిందే జగనేనని మండిపడ్డారు. ఆనాడు నువ్వు చేసిన ఒప్పందం ఫలితమే నేడు కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. ఎన్నికల తరవాత విద్యుత్ ఛార్జీల పెంచాలని ఈఆర్సీకి చెప్పింది నువ్వే కదా..అని జగన్ ను మంత్రి నిలదీశారు.

జగన్ పాప ఫలితమే ప్రజలపై రూ.17 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీల పెంపు భారం పడిందన్నారు. కళ్లుమూసి పిల్లి పాలు తాగినట్లు... ఇపుడు కరెంట్ ఛార్జీలు పెంచారంటూ జగన్ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ అవినీతి, అసమర్థత వల్ల రాష్ట్ర ప్రజలపై, డిస్కమ్ లపై రూ.1,29,503 కోట్లు భారం పడిందన్నారు. 5 ఏళ్ల జగన్ దరిద్రపు పాలనలో 9 పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారని మంత్రి మండిపడ్డారు.

### 5 ఏళ్లలో మేం ఎప్పుడూ ఛార్జీలు పెంచలేదు

ఆరుగాలం శ్రమించే రైతుల నుంచి విద్యుత్ బిల్లుల పేరుతో జగన్ దోపిడికి సిద్ధమయ్యారని మంత్రి సవిత మండి పడ్డారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించారని, దీనిపై అప్పట్లో తాము ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమానికి అడ్డుకట్టవేశారన్నారు. 2014-19లో ఏపీని విద్యుత్ మిగులు రాష్ట్రంగా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని తెలిపారు. ఆ 5 ఏళ్లు ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని, తమ నాయకుడి సమర్థ నాయకత్వానికి నిదర్శనమని మంత్రి తెలిపారు.

### జగన్‌వి తుగ్లక్ డ్రామాలు

జగన్ చేసిన పాపాలు శాపాలై రాష్ట్ర ప్రజలను వెంటాడు తున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. తప్పులన్నీ చేసేసి ఏమి ఎరుగనట్లు ధర్నాలకు దిగుతున్నాడని మండి పడ్డారు. ఇటీవల రైతుల పేరుతో నిరసన తెలిపాడని, ఇపుడు విద్యుత్ ఛార్జీల పేరుతో మరో జగన్నాటకానికి తెరతీశాడని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో ఇంకెన్నా డ్రామాలు ఆడతాడో చూడాలన్నారు.

జగన్ ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా.... ప్రజలను ఆయన్ని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ తుగ్లక్ డ్రామాలను ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేశాచేశారు. ఆయన గాల్లో వచ్చి...గాల్లో తిరిగారని, ఎన్నడూ రోడ్డు మీదనడవలేదని మండిపడ్డారు. ఈరోజు ధర్నాల డ్రామాకు తెరతీశారు, విద్యుత్ ఛార్జీల



పెరుగుదలపై దమ్ముంటేచర్చకు రావాలని జగన్ కు మంత్రిసవిత సవాల్ విసిరారు. 6 నెలల కాలంలో తమది మంచి ప్రభుత్వమని నిరూపితమైందన్నారు.

### ఆ 11 మందికి కనిపించడం లేదు

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చుతోందని మంత్రి సవిత తెలిపారు. బాధ్యతలు చేపట్టగానే సీఎం చంద్రబాబునాయుడు 5 ఫైళ్లపై తొలి సంతకాలు చేశార న్నారు. 16,437 పోస్టులకు మెగా డీఎస్సీ నిర్వహించ బోతున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, ఉచిత ఇసుక, మహిళలకు మూడు సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు.

ప్రజలు ఆస్తులను కొట్టేయడానికి జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దుచేశామన్నారు. ఛిద్ర మైన రహదారులను బాగు చేస్తున్నామన్నారు. పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో రాబోయే సంక్రాంతి నాటికి పల్లెల్లో రోడ్లన్నీ నిర్మిస్తున్నామన్నారు.అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని, అది చూసి ఓర్వలేక జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలంతా గుర్తిస్తున్నారని, వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలకు మాత్రం కనిపించడం లేదని మంత్రి సవిత మండిపడ్డారు.

# గాలివీడు ఎంపీడీవో వైసీపీ నేతల దాడి

### - కాళ్లతో తన్నుతూ పిడిగుద్దులు

**గాలివీడు :** అన్నమయ్య జిల్లాలో వైసీపీ నేతలు వీరంగం సృష్టించారు. గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై.. వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, అతని అనుచరులు దాడికి తెగబడ్డారు. ఎంపీపీ పద్మావతమ్మ కుమారుడు సుదర్శన్ రెడ్డి ఉదయం దాదాపు 20 మంది అనుచరులతో మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. ఎంపీపీ ఛాంబర్ తాళం



ఇవ్వాలని అడగ్గా, ఎంపీపీకి మాత్రమే తాళాలు ఇస్తానని ఎంపీ డీవో తెలిపారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి అతని అనుచరులు, మాకే ఎదురు చెబుతావా అంటూ ఒక్కసారిగా ఆయనపై దాడికి దిగారు. కుర్చీలో నుంచి కింద పడిపోయినా ఆగకుండా కాళ్లతో తన్నుతూ పిడిగుద్దులు కురిపించారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.



వైసీపీ నేతల నుంచి ప్రాణ హాని: ఎంపీడీవో

తనకు వైసీపీ నేతల నుంచి ప్రాణ హాని ఉందని.. ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఎంపీడీవో జవహర్‌బాబు కోరారు. తనపై దాడి జరిగిన తీరును మీడియాకు వివరిస్తూ.. ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. 'గది తాళాలు ఇవ్వనందుకే వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి, అతని 20 మంది అనుచరులు నన్ను విచక్షణారహితంగా కొట్టారు. అడ్డుకున్న నా మేనల్లుడిపై కూడా దాడి చేశారు. దాడి తర్వాత అరగంట పాటు కార్యాలయంలోనే ఉన్నాను. ఇవాళ రాత్రిలోగా నన్ను చంపేస్తానని సుదర్శన్ రెడ్డి బెదిరించాడు. అతను చాలా సందర్భాల్లో అనుచరులతో వచ్చి, ఎంపీపీ గదిలో మద్యం సేవించేవారు. ఇవాళ ఉదయం గది తాళాలు ఇవ్వలేదని మూకుమ్మడిగా నాపై దాడి చేశారు.' అని తెలిపారు.

# జగన్ రెడ్డి కమిషన్ల పాపం ప్రజలపై విద్యుత్ భారం

● **తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్**

**అమరావతి:** జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో కమిషన్‌ల కోసం, అవినీతి సొమ్ము కోసం చేయవలసిన తప్పుడు పనులు చేసి వైసీపీ పార్టీ నాయకులతో విద్యుత్ చార్జీలు పెంచా రని నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు చేపిస్తున్నారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పెంచను అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి హయాంలో సెబి ద్వారా గుజరాత్‌లో 1.99 పైసలు యూనిట్ ఉంటే ఆంధ్రప్రదేశ్ లో మాత్రం అధిక రేటుకి 2.59 పైసలకు, ట్రాన్స్ మిషన్ చార్జీతో కలిపి 4.50 పైసలు ఒక్కో యూనిట్ ప్రజల నెత్తిన రుద్దాడన్నారు. జగన్ రెడ్డి కమిషన్లకు కక్కుర్తి పడి, 1750 కోట్ల లంచం తీసుకున్నట్లు ఎఫ్ బి ఐ అమెరికా సంస్థ కేసు పెట్టి, అధికారికంగా ప్రకటించిన సంగతి రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు.




# నౌ..కాకినాడ!

**(వీరభద్రరావు)**

నౌ..కాకినాడ.. ఈ టైమ్ కాకినాడది.. అవును మరి నిజమే.. ఎందుకంటే షిప్ తయారీ కేంద్రంగా మారనుంది.. ఆ కేంద్రం అంటే మాటలా.. మన రాష్ట్రంలో ఒక్క విశాఖలో మాత్రమే ఉంది.. ఇప్పుడు కాకినాడలోనూ అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మారిటైం బోర్డు పాలసీలో నౌకల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

ఈ నేపథ్యంలో ఆ కేంద్రానికి కాకినాడ అనుకూలంగా ఉంటుందని ప్రతిపాదనలు పంపారు. దీంతో కాకినాడ టైం నేడో రేపో మారనుంది.. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. షిప్‌ల తయారీ రంగానికి కేంద్రంగా కాకినా డను తీర్చిదిద్దేలా అడుగులు పడుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మారిటైం బోర్డు పాలసీ లో నౌకా నిర్మాణ క్లస్టర్ల ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో కాకినాడలో వీటి తయారీ భవిష్య త్తులో భారీగా పుంజుకోబోతోంది.

అటు రూ.300 కోట్లతో చిన్న, మధ్యతరహా నౌకల



నిర్మాణానికి వీలుగా షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు అధికారులు తాజాగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్ముందు కాకినాడలో చిన్న, మధ్యతరహా నౌకలు, బార్జీలు, టగ్‌ల తయారీకి ఊతం లభించనుంది. రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం మారిటైం పాలసీ కింద నౌకల తయారీ క్లస్టర్లకు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించడం, అటు మారిటైం బోర్డు కార్యాలయం సైతం ఇక్కడే ఉండడంతో కాకినాడ దశ తిరగనుంది.

## బీసీ రిజర్వేషన్లు పెంచకుండా
# స్థానిక సంస్థల ఎన్నికలకు పోవద్దు

● **రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తామంటే తీవ్ర పరిణామాలు**
● **జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభ**
● **రానున్న జనగణనలో భాగంగా బీసీ కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కవిత డిమాండ్**
● **ఎమ్మెల్సీ కవితతో భేటీ అయిన 40కిపైగా బీసీ కుల సంఘాల నేతలు**

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచకుంటే తాము ఎన్నికలు జరగనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ మేరకు రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించడంపై ఆలోచన చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీల అమలు కోసం జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

దాదాపు 40కిపైగా బీసీ కుల సంఘాలకు చెందిన నాయ కులు శుక్రవారం నాడు ఎమ్మెల్సీ కవితతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బీసీల సమస్యలు, హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తడి తెచ్చే కార్యచరణపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిండానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, కానీ ప్రధాన డిమాండ్ గా ఉన్న బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా ఎన్నికలు జరపడానికి వీలు లేదని తేల్చిచెప్పారు.

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొందని గుర్తు చేశారు. రిజర్వేషన్లు పెంచకుండానే ఎన్నికలు నిర్వ హిస్తారా అన్న అనుమానాలు కలుగుతున్నాయని, రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనివ్వబోమని ప్రకటించారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మండల కేంద్రాల్లో, జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు చేస్తామని స్పష్టం చేశారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చాకా, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలపై ఆలోచన చేయాలని, అంత వరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని సూచించారు.

రానున్న జనగణనలో భాగంగా బీసీ కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాల



వైఖరిని ఎండగడుతామని చెప్పారు.

ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ను యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇది ట్రైలర్ మాత్రమే... జనవరి 3న సినిమా చూపిస్తామని వ్యాఖ్యా నించారు. జనవరి 3 నాటి సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

బీసీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ హాయంలో ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం పట్ల ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు, ముఖ్యంగా పేద ప్రజలకు ఎంతగానో లబ్ధీ చేస్తున్న పథకాలను నిలిపివేయడం సరికాదని సూచించారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో బొల్లా శివశంకర్, సుమిత్ర ఆనంద్, మఠం భిక్షపతి, అనంతుల ప్రశాంత్ , పెంట రాజేష్, ఆలకుంట హరి, ఆర్వి మహేందర్, గోవర్ధన్ యాదవ్, గొరిగే నరసింహ, గోప సదనందు, కోట్ల యాదగిరి, ఎం నరహరి, దుగట్ల నరేష్, ఇతరి మారయ్య, కుమార స్వామి, గంధాల శ్రీనివాస్ చారి, రమేష్ బాబు, జి హరిప్రసాద్, సురేందర్, విజేందర్ సాగర్, శ్రీధర్ చారి, రవీంద్రనాథ్, కే శ్రీనివాస్, ప్రవీణ్, భారత అఖిల్, హరి దేవ్ సింగ్, సురేష్, మురలీకృష్ణ, నిమ్మల వీరన్న, మందుల శ్రీనివాస్, కే నరసింహ రాజు, ప్రవీణ్, పార్వతయ్య, నరసింహ, కడెకేకర్ రాకేష్, ఆవుల మహేష్, ఎంగులూరి శ్రీను, హుస్సేన్, రామచందర్, వాడేపల్లి మాధవ్, శ్యాంసింగ్ లోదే, దామ శివ కుమార్, వేణుమాధవ్, ఎండి నవీద్, వరలక్ష్మి, స్వప్న, లావణ్య యాదవ్ పద్మా గౌడ్ సూర్య పల్లి పరశురాం, ఏ చాలా దత్తాత్రేయ, జిల్లా నరేందర్, డాక్టర్ కీర్తి లతా గౌడ్, వింజమూరి రాఘవాచారి, సాల్వా చారి, రూపా దేవి, అప్ప సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ జీవితం

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న అవిభాజిత భారతదేశ పంజాబ్ ప్రావిన్స్ లో జన్మించారు. డాక్టర్ సింగ్ 1948లో పంజాబ్ యూనివర్సిటీ నుంచి మ్యాట్రి క్యులేషన్ పరీక్షలు పూర్తి చేశారు. ఆయన విద్యా ప్రయాణం పంజాబ్ నుంచి యూకేలోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో 1957లో ఆర్థికశాస్త్రంలో ఫస్ట్ క్లాస్ హానర్స్ డిగ్రీ పొందడం వరకు సాగింది. ఆ తర్వాత డాక్టర్ సింగ్ తర్వాత ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ నుండి 1962లో ఆర్థికశాస్త్రంలో డి.ఫిల్ (Doctor of Philosophy) పొందారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేక గొప్ప రచనలు చేశారు. ఆయన రచించిన "ఇండియాస్ ఎగ్స్టార్ట్ ట్రెండ్స్ అండ్ ప్రాస్పెక్ట్స్ ఫర్ సెల్ఫ్-స్టెయిన్డ్ గ్రోత్" (క్లారెండన్ ప్రెస్, ఆక్స్ఫర్డ్, 1964) అనే పుస్తకం భారతదేశ అంతర్గత దృష్టికోణంలోని వాణిజ్య విధానంపై ఒక ప్రారంభ విమర్శగా గుర్తించబడింది. తన అకాడమిక్ జీవితం పంజాబ్ యూనివర్సిటీ, ప్రతిష్టాత్మక డెల్హీ స్కూల్ ఆఫ్ ఎకానమిక్స్‌లో పని చేసిన సంవత్సరాలతో మరింత పటిష్టంగా తన ఆర్థిక నైపుణ్యలను పెంచుకున్నారు. ఈ సంవత్సరాలలో ఆయన UNCTAD కార్యాలయంలో కొంత సమయం పనిచేశారు. 1987 నుండి 1990 వరకు ఆయన జెనీవాలోని సౌత్ కమిషన్ కార్యదర్శిగా నియమితులయ్యారు.

1971లో డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత ప్రభుత్వంలో వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఆర్థిక సలహాదారుగా చేరారు. తరువాత 1972లో ఆర్థిక మంత్రిత్వ శాఖలో ప్రధాన ఆర్థిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, ఆర్థిక మంత్రిత్వ శాఖలో కార్యదర్శి, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు, భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్, ప్రధాన మంత్రికి సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్‌గా కూడా పనిచేశారు.

1991 నుండి 1996 వరకు డాక్టర్ సింగ్ భారత దేశ ఆర్థిక మంత్రిగా పనిచేసిన కాలం భారతదేశపు స్వతంత్ర ఆర్థిక చరిత్రలో ఒక కీలకమైన మలుపుగా మారింది. ఆ కాలంలో ఆర్థిక సంస్కరణల విధానాన్ని ప్రారంభించిన ఆయన ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించారు.

డాక్టర్ మన్మోహన్ సింగ్ నిరాడంబర జీవితం



గడుపుతున్నారు. ఆయన ప్రజా సేవా జీవితంలో పొందిన అనేక పురస్కారాలు, గౌరవాలు ఉన్నాయి. అందులో ప్రముఖమైనవి భారతదేశపు రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మ విభూషణ్ (1987), జవహర్లాల్ నెహ్రూ జయంతి శతాబ్ది పురస్కారం (1995), ఆసియా మనీ అవార్డు ఫర్ ఫైనాన్స్ మినిస్టర్ ఆఫ్ ది ఇయర్ (1993-1994), యూరో మనీ అవార్డు ఫర్ ఫైనాన్స్ మినిస్టర్ ఆఫ్ ది ఇయర్ (1993), యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్ యొక్క ఆడమ్ స్మిత్ ప్రైజ్ (1956), సెంట్రల్ లండన్ లోని సెంట్ జాన్ కాలేజ్ ద్వారా ప్రదర్శనలో ప్రఖ్యాతి చెందిన రైట్ ప్రైజ్ (1955) ఉన్నాయి. అలాగే, పలు దేశాలు అత్యున్నత పురస్కారాలు కూడా అందుకున్నారు.

డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రపంచవ్యాప్తంగా అనేక అంత ర్జాతీయ సమావేశాలలో, అంతర్జాతీయ సంస్థలలో భారత దేశాన్ని ప్రాతినిధ్యం వహించారు. 1993లో అంగీకరించిన కామన్వెల్త్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ మీటింగ్ (సైప్రస్), 1993లో వియన్నాలో జరిగిన ప్రపంచ హ్యూమన్ రైట్స్ కాన్ఫరెన్స్‌కు ఆయన నాయకత్వం వహించారు. పొలిటికల్ కెరీర్ లో డాక్టర్ మన్మోహన్ సింగ్ 1991 నుంచి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 1998 నుండి 2004 వరకు ఆయన రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2004 జనవరి ఎన్నికల తరువాత డాక్టర్ మన్మోహన్ సింగ్ 22 మే 2004న ప్రధాని పదవిని స్వీకరించారు. 2009 మే 22న రెండవసారి ప్రమాణం చేశారు.

**- అశోక్ రెడ్డి యరసాని**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

5

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 28, డిసెంబర్ 2024

# మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

- కరెంట్ చార్జీల పెంపుతో రూ.15 వేల కోట్ల భారం
- సంపద సృష్టి అంటే ప్రజలపై భారం వేయడమా?
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు



**అనంతపురం:** అధికారం కోసం ప్రజలను నమ్మించడం.. సీఎం కుర్చీలో కూర్చోగానే మోసం చేయడం చంద్రబాబుకు అలవాటేనని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని మండిపడ్డారు. ప్రజలను దగా చేయడం..వంచించడం.. నిట్టనిలువునా ముంచడంలో చంద్రబాబు ట్రిబుల్ పీహెచ్‌డీలు చేశారన్నారు. కరెంట్ చార్జీల బాదుడుపై శుక్రవారం వైఎస్ ఆర్‌సీపీ పోరుబాట నిర్వహించింది. నగరంలోని పాతూరులో ఉన్న బ్రహ్మం గారి గుడి వద్ద నుంచి పవర్ ఆఫీస్ వరకు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో మభ్యపెట్టారని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. గత ఎన్నికలకు ముందు కరెంట్ చార్జీలను పెంచను.. తగ్గిస్తానని చెప్పిన చంద్రబాబు.. ఆరు నెలల్లోనే ఏకంగా రూ.15,485 కోట్ల భారాన్ని మోపారన్నారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెప్పారని, దానర్థం పేదలపై రూ.15 వేల కోట్ల కరెంట్ చార్జీల భారం మోపడమా? అని ప్రశ్నించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణం కరెంట్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా కరెంటు చార్జీలకు సంబంధించి ఇప్పటికే రూ.6 వేల కోట్ల బాదుడు మొదలైంది. మరో 9,412.50 కోట్ల భారం వచ్చే జనవరి నెల నుంచి వినియోగదారులపై మోపేందుకు సిద్ధమవుతున్నారు. మొత్తం రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడు అత్యంత దారుణం.

ప్రతి నెలా దాదాపు రూ.600 కరెంటు బిల్లు వచ్చే సాధారణ కుటుంబానికి కూడా కనీసంగా రూ.200కు పైగా అదనంగా బిల్లు వస్తూ దాదాపు రూ.800కు పైగా కట్టాల్సి వస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కరెంటు బిల్లులంటేనే భయపడిపోతున్నారు. దాదాపు 35 శాతానికి పైగా అదనపు భారం పడుతుండడంతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. చాలీ చాలని జీతాలతో, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళితులపై చార్జీల పిడుగు పడేలా ప్రభుత్వ చర్యలున్నాయి. తక్షణమే ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును పునరుద్ధరించాలి.

# శని త్రయోదశి



**శని త్రయోదశి అంటే చాలామందికి తెలియదు. ఆ రోజు అభిషేకం చేస్తే ఎంతోమంచిదని పెద్దలు చెబుతుంటారు. అయితే ఎలాంటి అభిషేకాలు చేయాలి.. ఎలా చేయాలి.. తెలుసుకుందామా...?**

శనీశ్వరునికి నువ్వుల నూనెతో అభిషేకం చేయాలి. నల్లటి వస్త్రాలు దానం చెస్తారు. కోర్టు కేసులు, శత్రువులు, రోగాలు, రుణాలు నుంచి విముక్తుల్ని చేయాల్సిందిగా మొక్కుకుని, కోర్కెలు తీరిన తర్వాత మొక్కులు చెల్లిస్తుంటారు. శనీశ్వరుడి ఆలయం నుంచి బయటికి వెడుతూ వెనక్కు తిరిగి చూడకూడదని, వెనక్కి తిరిగి చూస్తే శని దోషం మళ్ళీ చుట్టుకుంటుందని ఇక్కడి పూజారులు భక్తుల్ని పదే పదే హెచ్చరిస్తూంటారు.

## త్రయోదశి వ్రతం

త్రయోదశి వ్రతం శనివారంతో కుడిన ఒక శుక్ల త్రయోదశితో ప్రారంభించి, ఏడాది పొడుగునా శనివారాలు మాత్రమే పడే త్రయోదశిగానీ లేదా 24 శుక్లపక్ష త్రయోదశులు గానీ ఎన్నుకొని నియమబద్ధంగా చేయవచ్చు.

ప్రదోషకాలంలో శివపూజ, భక్త భోజనం చేయాలి. సూర్యాస్తమయం తర్వాత ఆరు ఘడియలకాలం వరకు త్రయోదశి ఉండాలి. శనీశ్వరుడు సూర్యభగవానునికి ఛాయాదేవికి కలిగిన కుమారుడని శాస్త్రాలు చెబుతున్నాయి. సోదరుడు యమధర్మ రాజు, సోదరి యమున, స్నేహితులు హనుమాన్, కాలభైరవుడు.

శనికి ఉన్న ఇతర పేర్లు కృషాణు, శౌరి, బభ్రు, రోద్రాంతక, సూర్యపుత్ర, కాశ్యపన గోత్రం. నిజానికి శని భగవానుడిని మనసారా పూజించి ఆరాధించే భక్తులను కష్టాలనుంచి గట్టెక్కించే కళంకంలేని కరుణామూర్తి శనీశ్వరుడని పండితులు అంటున్నారు. ఏ త్రయోదశి అయితే శనివారంతో కూడి ఉంటుందో ఆ రోజు శని గ్రహాన్ని శనీశ్వరుడుగా సంబోధించి పరమశివుడు వరం ఇచ్చాడట.

శని త్రయోదశి అంటే శనికి చాలా ఇష్టం. మూడు దోషాలను పోగొట్టి మానవులు కోరుకున్న యోగాన్ని అందించేవాడు శనీశ్వరుడు.

ఈ రోజున చేసే గంగా స్నానము అత్యంత మహిమాన్వితమైన ఫలాన్నిస్తుంది. అన్నదానం చాలా శ్రేష్టము .ఈ రోజు సాయంత్రం చేసే శివార్చన శనిదోషాలను తొలగించి ఈశ్వరానుగ్రహన్ని కలిగిస్తుంది.

# దశల వారీగా జీసీసీ భవనాలకు మరమ్మతులు

- జీసీసీ చైర్మన్ కిడారి శ్రావన్



**అనంతగిరి, మహానాడు:** రాష్ట్రంలో శిథిలావస్థకు చేరుకున్న జీసీసీ భవనాలను మరమ్మతులు దశలవారీగా చేపడుతున్నామని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ తెలిపారు శుక్రవారం అనంతగిరి మండల కాశీపట్నం గ్రామంలో ఉన్న జీసీసీ బ్రాంచ్ లోని నిత్యావసర వస్తువుల స్టాక్ గోడౌన్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కాశీపట్నం బ్రాంచ్ మేనేజర్ మురళి చైర్మన్ దృష్టికి పలు అంశాలను తీసుకువెళ్లారు. ముఖ్యంగా డిపోలు నిర్వహిస్తున్న భవనాలు బ్రాంచి కార్యాలయం గొడన్ వంటివి చాలావరకు శిథిలావస్థకు చేరుకున్నాయని, వీటిని మరమ్మతులు చేయించక పోవడం వల్ల నిలువ చేసే బియ్యం వంటివి పాడవుతున్నాయని చైర్మన్‌కి తెలిపారు.

అల్లూరి జిల్లాలో ఐటీడీఏ సహకారంతో దశలవారీగా మరమ్మతులు చేస్తామని అలాగే అవసరమైన చోట కొత్తవి నిర్మిస్తామని తెలిపారు. జీసీసీ పరిధిలో ఖాళీలు ఎన్ని ఉన్నాయి. ఎంతమంది ఉన్నారు అనే విషయంపై క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు శ్రావణ రాకను కాశీపట్నం గ్రామస్తులు సర్పంచ్ ఎంపీటీసీ సన్యాసిరావులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. అదేవిధంగా గ్రామంలో పరిస్థితి చాలా దారుణంగా ఉందని, వారానికి ఒకరు మృతి చెందుతున్నారని ముఖ్యంగా శానిటేషన్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీళ్ళ క్లోరినేషన్ చేయడం లేదని అందువల్ల జబ్బులు వస్తున్నాయని దీనిపై పంచాయతీ ఉన్నత అధికారులతో చర్చించాలని విజ్ఞప్తి చేశారు.

భీంపోలు జీసీసీ డిపో స్థలం అక్రమ గురవుతుందని గ్రామస్తులు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్‌తో పాటు గొడౌన్ సూపరెంటెండెంట్ హేమలత, సేల్స్ మాన్‌లు అప్పన్న దొర, భీమవరపు ముత్యాలు, అప్పలస్వామి లు, మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు మాజీ ఎంపీటీసీ కొండమ్మ మాజీ సర్పంచ్ శరణం దేవుడు, గ్రామస్తులు ఎర్రిబాబు, పుష్పానందం, రేవతి, దాలమ్మ, అంగరయ్య, సోనియా టీడీపీ నాయకులు శివ లక్ష్మణ్, ఎస్సీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల వైస్ సర్పంచ్ నరేంద్ర భీమరాజు తిరుపతి రావు సన్నీ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాశీపట్నం కార్యదర్శిని బదిలీ చేయాలి

కాశీపట్నం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఇటీవల నియమించిన రామస్వామిని బదిలీ చేయాలని గ్రామస్తులు జీసీసీ చైర్మన్ శ్రావణ్‌కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఈ కార్యదర్శి ఇక్కడ గతంలో విధులు నిర్వహించినప్పుడు అనేక అక్రమాలు చేసి సస్పెండ్ గురై సుమారు ఏడాది పాటు ఉద్యోగం లేకుండా ఉన్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. అటువంటి కార్యదర్శుని మరలా కాశీపట్నం పంచాయతీలో ఏ విధంగా ఉన్న తాధికారులు నియమించారని, ఇటువంటి ప్రభుత్వ ఉద్యోగుల వలన వ్యవస్థ పాడవుతుందని ఫిర్యాదుల పేర్కొన్నారు. తక్షణం ఈ కార్యదర్శిని బదిలీ చేయాలనే లేకపోతే భవిష్యత్తులో భారీ ఆందోళన కాశీపట్నం పంచాయతీ నుంచి చేపడతామని ఫిర్యాదు చేశారు

# మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

- కేంద్ర మంత్రి పెమ్మసాని



**న్యూఢిల్లీ, మహానాడు:** ఆర్థికవేత్త, భారతదేశ మాజీ ప్రధానమంత్రి, మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నివాళులర్పించారు. మోతిలాల్‌మార్గ్‌లోని మన్మోహన్ సింగ్ నివాసానికి శుక్రవారం ఉదయం చేరుకున్నారు. మాజీ ప్రధాని మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. 1991 సమయాన సంక్షోభంలో ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఎన్నో నిశ్శబ్ద మార్పులు తీసుకువచ్చిన ఆ ఆర్థికవేత్త సేవలు భారతదేశం ఎప్పటికీ మరువలేనివని ఈ సందర్భంగా పెమ్మసాని అన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి జాతికి తీరని లోటు: పురందేశ్వరి

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆకస్మిక మృతి జాతికి తీరని లోటు. మృదుస్వభావి, ముక్కుసూటి మనస్తత్వం కలిగిన నిజాయితీపరుడైన గొప్ప రాజకీయవేత్త, తన సరళీకృత విధానాలతో నూతన భారతదేశాన్ని నిర్మించిన రూపశిల్పి మరణం ప్రతి భారతీయుని హృదయాన్ని కలచివేసిందన్నారు.

# ఎర్ర సైన్యం కవాతుతో ఎరుపెక్కిన రాజమండ్రి

- కులం మతం వైశ్యమాలు లేని సోషలిస్టు నవభారతం కోసం సిపిఐ పోరాటం
- ఆర్ఎస్ఎస్ నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం
- పురందేశ్వరి ఫిరాయింపులు ప్రోత్సహిస్తారా ఇది మీకు తగునా?
- స్వతంత్ర పోరాటంలో బిజెపి గానీ ఆర్ఎస్ఎస్‌కి ఏ విధమైన సంబంధం లేదు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ
- పోరాటాలు ఊపిరిగా సిపిఐ పని చేస్తుంది
- బాబు ఆదాని వైపు ఉంటారా ? ప్రజల వైపు ఉంటారా
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ
- రాజమండ్రిలో కదం తొక్కిన ఎర్రసైన్యం

**రాజమండ్రి:** ఆర్ఎస్ఎస్ శక్తులు నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారము సాయంత్రం స్థానిక సుబ్రహ్మణ్యం మైదానంలో సీపీఐ శత వసంతాల సందర్భంగా ఆవిర్భావ సభ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అధ్యక్షతన జరిగింది.

అంతకుముందు సీపీఐ కార్యాలయం నుంచి వందలాది మంది రెడ్ షర్ట్స్ వాలంటీర్‌లతో ఎర్ర సైన్యం కవాతు బయలుదేరి తాడితోట, బై పాస్ రోడ్, స్వామి థియేటర్, దేవీచౌక్ గోకవరం బస్ స్టాండ్ మీదుగా వేదిక వద్దకు చేరుకుంది. దారిపొడవునా దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు దారి పొడవునా సిపిఐ నాయకులు ప్రజలకు అభివాదం చేశారు

ముందుగా కె.రామకృష్ణ మాట్లాడుతూ..సిపిఐ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచిందని కార్మికులు కర్షకులు అణగారిన వర్గాల తరపున నిర్విరామంగా పోరాటం చేసిందని ఆయన అన్నారు నాటి బ్రిటిష్ వలసవాద దోపిడీ రాజ్యానికి వ్యతిరేకంగా నేటి మతవాద పరిపాలనకు వ్యతిరేకంగా సిపిఐ పోరాటం కొనసాగుతుందని ఆయన అన్నారు మతతత్వ శక్తులు నుంచి దేశాన్ని కాపాడుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. స్వాతంత్ర కోసం జరిపిన పోరాటంలో సిపిఐ అగ్రభాగాన నిలిచిందన్నారు.

ఈ వందేళ్ల వారసత్వాన్ని కాపాడుకుంటామని దానిని ముందు తీసుకెళ్లడం మనందరి బాధ్యతని ఆయన అన్నారు భారతదేశంలో 100 సంవత్సరాలు కలిగి ఉన్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని, కార్మిక కర్షకుల కోసం నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 31వ తారీకు వరకు సిపిఐ 100వ ఆవిర్భావ సభలో జరుగుతాయని, సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించిందని తెలిపారు. భారత స్వతంత్ర రావడంలో కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ పాత్ర పోషించిందని తెలిపారు.

బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ పుత్రిక అని వ్యంగ్యం చేశారు. భారత స్వతంత్ర పోరాటంలో బిజెపి గానీ ఆర్ఎస్ఎస్ కి ఏ విధమైన సంబంధంలేదని, వారు గద్దెనెక్కిన తరువాత స్వతంత్ర సమరయోధులను కించపరిచే విధంగా




వ్యవహరిస్తున్నారని రామకృష్ణ అన్నారు.

వాజ్పాయ్ శతజయంతి వేడుకల్లో అవినీతి కుంభకోణంలో ముఖ్య పాత్రధారిగా ఉన్న విశాఖ డైరీ చైర్మన్ కి కండువా కప్పి అవినీతి మయుడ్ని నీతిమంతుడుగా మార్చిందని, పురందేశ్వరిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలలలో 15 వేల కోట్ల విద్యుత్ బారాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలపై వేసిందన్నారు. అనకాపల్లిలో ఉన్న మీటల్ సంస్థ కు క్యాపిటల్ మైన్స్ అడగడంపై, చంద్రబాబు విశాఖ స్టీల్ పరిశ్రమను ప్రైవేటీకరణం చేయడం చంద్రబాబు ఉద్దేశమని అన్నారు.

32 మంది ప్రాణ త్యాగాలతో విశాఖ ఉక్కు వచ్చిందని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుని ద్వదమెత్తారు.

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ పార్లమెంట్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను హెూం మంత్రి అమిత్ షా అవమానించారని ఆయన వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ ఈ నెల 30న దేశవ్యాప్తంగా వామపక్షాలు ఆధ్వర్యంలో నిరసనలు చేస్తున్నామన్నారు రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చంద్రబాబు మర్చిపోయారని విమర్శించారు.

ఆరు నెలల్లోనే రూ 15 వేల 486 కోట్లు భారం ప్రజలపై వేశారని ఆయన ధ్వజ మెత్తారు సెకి తో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు చంద్రబాబు ఆదాని వైపు ఉంటారా ? ప్రజల వైపు ఉంటారా ఆయనే తేల్చుకోవాలన్నారు విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం నోరెత్తని చంద్రబాబు మెటల్‌కు గురించి మోడీతో మాట్లాడటం చాలా అన్యాయం అన్నారు పోలవరం నిర్వాసితులకు తగిన న్యాయం చేయడానికి కేంద్రంపై ఒత్తిడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు


సభ లో సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు జట్లు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే జ్యోతి రాజు తోట లక్ష్మణ్ కే శ్రీనివాస్ సిహెచ్ సునీల్ పంతం నాగేశ్వరరావు ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహంతి లక్ష్మణరావు మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ పి లావణ్య తదితరులు ప్రసంగించారు



**డిసెంబర్ 23న ఇంటెలిజెన్స్ బ్యూరో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హెూంశాఖమాత్యులు అమిత్ షా ఆధ్వర్యంలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, సిబ్బందితో జరిగిన సమావేశంలో పాల్గొన్న లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్**

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తను ఆదుకోవాలి

- గోకవరం మండలం టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం
- ముఖ్యఅతిథిగా హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**గోకవరం:** గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సమావేశం సూదికొండలో గోకవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల సమస్యలు నాయకులు నవీన్‌కి తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, మండలంలో అధిక సంఖ్యలో టిడిపి సభ్యత్వ నమోదు చేయించాలని, గ్రామ సమస్యలు, ప్రజా సమస్యలు తెలుసుకుని మాకు తెలియజేసే ఆ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని, గ్రూపు రాజకీయాలు లేకుండా అందరూ కలిసి పనిచేయాలని, రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమర్థులైన నాయకులను అభ్యర్థులుగా నిలబెట్టుకుందామని ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను ఆదుకోవాలని, కాపాడుకోవాలని నేను పని చేస్తాను అని అన్నారు

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 28, డిసెంబర్ 2024

## గల్ఫ్ బాధితురాలికి మంత్రి నారా లోకేష్ అండ

- మస్కట్‌లో చిక్కుకున్న కోనసీమ జిల్లా వాసి వాసంశెట్టి పద్మ
- రక్షించాలంటూ ఎక్స్ ద్వారా కన్నీటిపర్యంతం
- మంత్రి చొరవతో స్వదేశానికి రాక

**అమరావతి, మహానాడు:** కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. సమస్య ఏదైనా తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి అండగా నిలుస్తున్నారు. పొట్టకూటి కోసం మస్కట్ కు వెళ్లి ఇబ్బందులు పడుతున్న వాసంశెట్టి పద్మ అనే మహిళ మంత్రి లోకేష్ చొరవతో స్వస్థలానికి చేరుకున్నారు. కోనసీమ జిల్లా పోలెకుర్రు పంచాయతీ తూర్పు పేటకు చెందిన పద్మ బతుకుదెరువు కోసం మస్కట్ కు వెళ్లారు. అక్కడకు వెళ్లిన తర్వాత పాస్ పోర్ట్ పోగొట్టు కోవడంతో పాటు యజమాని పెట్టే ఇబ్బందులు తాళలేక అస్వస్థతకు గురయ్యారు.

నను రక్షించాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. వెంటనే స్పందించిన మంత్రి.. తన టీం ద్వారా వాసంశెట్టి పద్మను స్వదేశానికి రప్పించి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. సాయం కోరిన వెంటన స్పందించి అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




## ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటులో ముందడుగు

- నెల్లూరులో స్థల పరిశీలన చేసిన అధికార బృందం
- ఢిల్లీలో కేంద్రమంత్రి మన్‌సుఖ్‌మాండవీయను కలిసిన ఎంపీ వేమిరెడ్డి
- నెల్లూరులోనే హాస్పిటల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

**నెల్లూరు, మహానాడు:** ఈఎస్ఐసి ప్రాజెక్టును నెల్లూరుకు తీసుకు వచ్చేందుకు నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేసిన కృషి ఫలితం దిశగా సాగుతోంది. విజయవాడ నుంచి శుక్రవారం ఈఎస్ఐసీ రీజినల్ డైరెక్టర్ ఎ. వేణుగోపాల్, డాక్టర్ ప్రదీప్, దత్తాత్రేయ, రవికుమార్, కర్తార్ సింగ్ లక్కీ, లీలా కుమారిలతో కూడిన ఈఎస్ఐ బృందం నెల్లూరు నగరానికి వచ్చి ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో ఉన్న 2.18 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయని, ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్‌కుమార్ సింగ్ ను కలిసి నెల్లూరు హెడ్‌క్వార్టర్‌లో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడు పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. నెల్లూరుకు కేటాయించిన హాస్పిటల్‌ను విజయవాడలోని ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అథారిటీ వారు.. స్థలాభావం అన్న కారణంతో మరో ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారని నాడు వారికి విన్నవించారు.



నెల్లూరులోని ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో అందుబాటులో ఉన్న 2.18 ఎకరాల్లో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. దాంతో ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి మేరకు అన్ని అంశాలను పరిశీలించేందుకు ఈఎస్ఐసి బృందం శుక్రవారం పరిశీలన చేశారు. ఆ నివేదికను రెండు, మూడు రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. దాంతో జిల్లాలో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. హాస్పిటల్ ఏర్పడితే అసంఘటిత కార్మికులకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుంది.


## విజయసాయిరెడ్డి అనుచరుడి అకృత్యాలతో కన్నీళ్ళు!

- అర్ధరాత్రుల్లో పంట ధ్వంసం చేస్తున్న వైసీపీ కబ్జా దారులు
- నేతల ముందు మొరపెట్టుకున్న బాధితులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి

**మంగళగిరి, మహానాడు:** చిత్తూరు జిల్లా, ఐరాల మండలం పందిగుట్టూరు గ్రామంలో విజయసాయిరెడ్డికి అనుచరుడిగా, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నిరంజన్ రెడ్డి అక్రమాలు శృతిమించాయని గ్రామంలో వెలసిన శ్రీ పాదగిరి స్వయంభు పాతాళ వినాయక స్వామి దేవాలయం పేరుతో ట్రస్ట్ ఏర్పాటు



చేసి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఆలయాన్ని నిర్మించిన వారిని ఆలయంలోకి రాకుండా అడ్డుకుంటూ.. ఆలయంలో ఆలయ నిర్మాణాల పేరుతో ఉన్న శిలాఫలకాలను ధ్వంసం చేయడమే కాకుండా ఆలయం చుట్టూ ఉన్న భూములను కబ్జా చేస్తున్నారని ఇతని దందాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.





- నెల్లూరు జిల్లా, కలిగిరి మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. 30 ఏళ్ళనుండి తమ స్వాధీనంలో ఉండి భూమికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నా.. తమ భూమిని కొట్టేసేందుకు వైసీపీ నేతలు యత్నిస్తున్నారని.. పంట వేసుకుంటే అర్ధరాత్రుల్లో వచ్చి పైరును ధ్వంసం చేస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటే వైసీపీ నేతల వద్ద లంచం తీసుకొని పట్టించుకోవడంలేదని నేతలకు అర్జీ ఇచ్చి ఆవేదన వ్యక్తం చేశారు.
- కర్నూలు జిల్లా, పత్తికొండకు చెందిన మేదర మేరి విజ్ఞప్తి చేస్తూ.. తమ తాతల నుండి సాగులో ఉండి 2021 వరకు తమ పేరుపై ఆన్‌లైన్‌లో ఉన్న భూమిని వైసీపీ నేత అక్రమంగా 2022లో తన పేరుపై మార్చుకున్నాడని.. అక్రమంగా ఆన్ లైన్ చేసుకున్న లక్ష్మీనారాయణ గుప్తా పేరును తొలగించి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.
- పశ్చిమ గోదావరి జిల్లా, పెనుమంట్ర మండలం వెలగలేరు గ్రామానికి చెందిన కొవ్వూరి భాస్కర్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తమ సొంత ఆస్తులపై వైసీపీనేతలు కర్రి వేణుబాబు, బేతిరెడ్డి లీలా కృష్ణారెడ్డిల కన్నుపడిందని.. వారి కబ్జాకు అధికారులు సహకరిస్తున్నారని.. కబ్జా దారులు, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నేతలకు అర్జీ ఇచ్చి వేడుకున్నారు.
- పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలం నడికుడి గ్రామానికి చెందిన పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తూ.. జాతీయ రహదారి ఎన్‌హెచ్-16 విస్తరణలో భాగంగా భూ సేకరణ చేపట్టి తమ భూములను తీసుకున్నారని.. నెలలు గడుస్తున్నా తమకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదని దయచేసి తమకు రావాల్సిన పరిహారం వెంటనే వచ్చేలా చూడాలని వారు కోరారు.

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్.. విచారణ వాయిదా

- సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు

**హైదరాబాద్, మహానాడు:** సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా పడింది. తనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని బన్నీ నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. కౌంటర్ దాఖలు చేసేందుకు పోలీసులు సమయం కోరడంతో విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు కోర్టు తెలిపింది.

ఇక తొక్కిసలాట ఘటన నేపథ్యంలో బన్నీని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కానీ, ఆయనకు హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు ఈ నెల 13న విధించిన 14 రోజుల రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో బన్నీ ఈరోజు వర్చువల్‌గా న్యాయస్థానం ముందు విచారణకు హాజరయ్యారు.

కాగా, సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై విచారణనూ నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. దీనిపై తదుపరి



విచారణను జనవరి 10న చేపట్టనున్నట్టు వెల్లడించింది. అదే రోజు బన్నీ రిమాండ్‌పైనా కూడా విచారణ ఉండనుంది.

## ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

**అమరావతి, మహానాడు:** మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. రేషన్ బియ్యం మాయం కేసులో ఆమె ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమె తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా లంకే వెంకటేశ్వం˘రావు వ్యవహరించారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఈనెల 30న బెయిల్ పిటిషన్‌పై ఉత్తర్వులు ఇవ్వనున్నారు.



## ఆత్మకూరులో వైభవంగా ధనుర్మాస మహోత్సవాలు

**ఆత్మకూరు, మహానాడు:** మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ పరిధి ఆత్మకూరు బాపూజీ విద్యాలయంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ధనుర్మాస మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం వారం 12వ రోజు 12వ పాశురాన్ని త్రిదండి చిన జీయర్ స్వామి వివరించారు. గోదాదేవి అమ్మవారికి అష్టోత్తరం, తీర్థప్రసాద గోష్టి మంగళ శాసనాలతో ఎంతో వైభవంగా నిర్వహించారు.

పెనుమాక, కొండపల్లి, సత్యనారాయణ పురం, రావిపాడు, మాదల తదితర ప్రాంతాల నుంచి సుమారు 700 మంది భక్తులు విచ్చేసి గోదా అమ్మవారికి సారె ను సమర్పించగా చిన జీయర్ స్వామి వారికి మంగళశాసనం అందించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కూచిపూడి నృత్యాలు అంగరంగ వైభవంగా



నిర్వహించారు. ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా సాయంకాలం సామూహిక శ్రీలక్ష్మీ పూజ ను చిన జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

## కరెంటు ఛార్జీలపై వైసీపీ దొంగ ఏడుపు!

- మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**మంగళగిరి, మహానాడు:** కరెంటు ఛార్జీలు విపరీతంగా పెంచేస్తున్నారని వైసీపీ దొంగ ఏడుపు ఏడుస్తోందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

ఆరు నెలల పాలనలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధిని చూసి ప్రతిపక్ష హెూదా కూడా లేని జగన్ అండ్ పార్టీ కడుపు మంటతో రగిలిపోతోంది. జగన్ జల్సా పథకాలను ప్రజలు చూసి వైసీపీని ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేశారు. ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా చేశారు. సాక్షి పత్రికకు నిబద్ధత, నిజాయితీ ఏమీ లేవు. అబద్ధాలను అలవోకగా చెప్పగలిగే ఛానల్ సాక్షి ఛానల్. వైసీపీ నాయకులు కరెంటు ఛార్జీలు విపరీతంగా పెంచేస్తున్నారని దొంగ ఏడుపు ఏడుస్తున్నారు. గత అయిదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం పది సార్లు కరెంటు బిల్లులు పెంచింది. సైకో జగన్ పది సార్లు కరెంటు బిల్లులు పెంచి వినియోగదారులపై 32 వేల కోట్ల భారాన్ని మోపారు.

అందుకే ప్రజలు వైసీపీని, జగన్‌ను ఛీకొట్టి కనీసం ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా చేశారు. వైసీపీ ప్రభుత్వం నీతి, నిజాయితీగా పాలించినట్టు ధర్నాలు నిర్వహించడం సిగ్గుచేటు. జగన్ ధర్నాలు చేస్తామనటాన్ని చూసిన ప్రజలు వైసీపీకి సిగ్గులేదని చెబుతున్నారు. 2014లో కరెంటు 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో చంద్రబాబునాయుడుకి అప్పగిస్తే.. 2014 నుంచి 2019 అంతకు ముందున్న లోటు బడ్జెట్ విద్యుత్ ను మిగులు బడ్జెట్ విద్యుత్ గా మార్చి జగన్ చేతిలో పెట్టారని విమర్శించారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే... హిందూజా సంస్థ నుంచి 10 ఎకరాల భూమిని తీసుకొని వారికి 14 వేల కోట్లను అప్పణంగా అప్పగించారు. ఇది ప్రజల సొమ్ము. ప్రజల సొమ్ము తినడమే వైసీపీ ప్రభుత్వం చేసిన పని. వైసీపీ నాయకుల్లో ఏ1, ఏ2, ఏ3 నిందితులు ఉన్నప్పటికి వారిని అరెస్టు చేయలేదు. వైసీపీ నాయకుల్లో అనేక మంది అనేక తప్పులు చేశారు. అయినా వారిలో అనేక మంది అరెస్టవలేదు. వైసీపీ హయాంలో నాయకులు అతి దారుణంగా ప్రవర్తించారు. సోషల్ మీడియాలో అమ్మాయిలను కించపరుస్తూ పోస్టులు పెట్టారు.

అమ్మాయిల ఫొటోలు మార్ఫింగ్ చేసి పోస్టులు పెట్టారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హెూంమంత్రిని కూడా దూషిస్తూ పోస్టులు పెట్టారు. అయినా అరెస్టు చేయకూడదనడం ఇదెక్కడి న్యాయం? చంద్రబాబునాయుడు ఒక్క సైగ చేస్తే చాలు వైసీపీ నాయకులు మొత్తం జైల్లో ఉంటారు. చంద్రబాబు పద్ధతిగా ప్రవర్తిస్తారు. ప్రజలు మనకు పట్టం కట్టారు. వారిని రక్షించాల్సిన బాధ్యత మనపై ఉందనేది చంద్రబాబు ఆలోచన. కక్షసాధింపు చర్యలు వద్దని చంద్రబాబు స్వయంగా చెప్పారు.

చంద్రబాబు అనుకుంటే జగన్‌కు చెందిన సాక్షి టీవీ, ఛానల్ లు ఉండవు. స్మశానాలపై కూడా వైసీపీ రంగులు వేసుకున్నారంటే వైసీపీకి రంగుల పిచ్చి ఏ మేరకు ఉందో అర్థమౌతోంది. గుళ్లూ, బళ్లు దేన్నీ వదలలేదు. రంగుల పిచ్చితో రూ.3 వేల కోట్లు వృధాగా ఖర్చు చేశారు. తాడేపల్లి ప్యాలెస్ లో వైసీపీ నాయకులు తిన్న ఎగ్ పఫ్ లకే రూ. 3.5 కోట్లు ఖర్చు చేశారు. మీరా టీడీపీ ప్రభుత్వం గురించి



మాట్లాడేది? విద్యుత్ చార్జీల పెంపు జగన్ పాపమే..

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ రంగం గత కొన్నేళ్లుగా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 2014లో టీడీపీ అధినేత చంద్రబాబు పాలన సమయంలో రాష్ట్రం 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటుతో ఉన్నప్పటికీ, 2019 నాటికి రాష్ట్రం మిగులు విద్యుత్తును సాధించింది. అయితే, జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ రంగంలో అనేక సమస్యలు తలెత్తాయి. పలు అవినీతి ఆరోపణలు, కక్ష సాధింపు చర్యలు విద్యుత్ రంగ అభివృద్ధిని పునరంగీ కరించాయి.

### చార్జీలను పెంచి ప్రజలపై మోపిన భారం అంతా ఇంతా కాదు

జగన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ ఛార్జీల పెంపు నేరుగా ప్రజలపై ప్రభావం చూపింది. అయిదేళ్ళలో పది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై సుమారు రూ.28 వేల కోట్ల భారాన్ని మోపారు. ఈ పెంపు వివిధ వర్గాల వినియోగదారులపై ప్రభావం చూపింది. ముఖ్యంగా నివాస, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల పెంపు అంతా ఇంత కాదు.

సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి పద్ధతులపై కక్ష సాధించి, పీపీఏలను రద్దు చేశారు. ఈ చర్యల వల్ల రాష్ట్రంలో రాబడి తగ్గి, విద్యుత్ ఉత్పత్తిదారులు ఆర్థికంగా నష్టపోయారు. సోలార్ ప్లాంట్లను ధ్వంసం చేయడం, వీటి యజమానులను నిరుత్సాహపరచడం వల్ల రాష్ట్రానికి మిగులు విద్యుత్ అవకాశాలు దూరమయ్యాయి. థర్మల్ విద్యుత్ ప్లాంట్ల వినియోగంలో కూడా జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దేశంలో వృద్ధులకు ఎక్కడైనా నెలకు రూ. 4 వేలు పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఎక్కడైనా ఉందా? ఒక్క టీడీపీ ప్రభుత్వమే 4వేలు పింఛన్ ఇస్తోంది. ఇది మన ప్రభుత్వమని గుండెలపై చేయి వేసి చెప్పగలం. వికలాంగులకు 6 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైనవారికి 10 వేలు ఇస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ఛిన్నా భిన్నం చేసి వెళ్లింది. అయినా మనం చెప్పిన ప్రకారం 4 వేలు పింఛన్ ఇస్తున్నాం. 10 సార్లు విద్యుత్ భారం పెంచితే వారిపై ఎంత బరువు మోపినట్లు ఎస్సీ,ఎస్టీలకు మళ్లీ మనం ఫ్రీ కరెంటు ఇస్తున్నాం.

గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీలు బిల్లులు కట్టుకున్నారు. ప్రస్తుతం రెండున్నర నెలలకు ఒకసారి వచ్చే విద్యుత్ బిల్లు వైసీపీ హయాంలో నెలకే వచ్చేది. టీడీపీ ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తును అందిస్తుంది. సోలార్ విద్యుత్‌ను వాడాల్సిందిగా గ్రామాలలో తెలుపుతున్నాం. సోలార్‌ను ఫ్రీగా బిగించే ఏర్పాట్లు కూడా చేస్తున్నాం. దీనివల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచించారు.

7
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 28, డిసెంబర్ 2024

# రాష్ట్ర యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేయాలి

● జె.ఏ.సి జోన్ -2 చైర్మన్ వరప్రసాద్

**ఏలూరు, మహానాడు:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జిల్లా యూనిట్ కాకుండా రాష్ట్ర యూనిట్‌గా చేయాలని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జోన్ -2 చైర్మన్ జొన్నకూటి వరప్రసాద్ కోరారు. ఈ మేరకు పలు అంశాలపై వినతి పత్రాన్ని శుక్రవారం ఏలూరు విచ్చేసిన వన్ మ్యాన్ కమిషనర్ రాజీవ్ రంజన్ మిశ్రాకు అందజేశారు. సుప్రీమ్ కోర్టు ఆదేశాల మేరకు వర్గీకరణ అంశంపై ప్రభుత్వం త్వరితగతిన దృష్టి సారించి ఉపకులాలకు సామాజిక న్యాయం చేయాలన్నారు.

ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా 15004 గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రచురించిన కులాల వివరాలు తప్పుగా ప్రచురించిన విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకువెళ్ళినట్టు తెలిపారు. వీటిపై సంబంధిత తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని కమిషన్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కొవ్వూరు నియోజకవర్గ ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.






## శబరిమల అయ్యప్ప స్వామి
# ఆలయం మూసివేత

● జనవరి 14న మకరజ్యోతి దర్శనం

**శబరిమల:** అయ్యప్ప స్వామి ఆలయాన్ని అధికారులు మూసివేశారు. మండల పూజలు ముగియడంతో దర్శనాలు నిలిపివేశారు. ఈ నెల 30న ఆలయం తిరిగి తెరుచుకోనుంది. ఇప్పటివరకు 32.50 లక్షల మంది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించు కున్నారు. శబరిమల కొండపై జనవరి 14న మకరజ్యోతి దర్శనం జరగనుంది. జనవరి 20న పడిపూజతో యాత్ర ముగియనుంది.




**గుంటూరు జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నుండి హెల్మెట్ అవగాహన నిమిత్తం శుక్రవారం నిర్వహించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ఎస్పీ సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రమణమూర్తి, హనుమంతు, సీఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.**

## జగన్ అబద్ధాల్ని జనం నమ్మడంలేదు

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




**వినుకొండ, మహానాడు:** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అబ ద్దాల్ని జనం నమ్మడం లేదని పోరుబాట వైఫల్యంతో మరోసారి తేలిపోయిందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ అంజనేయులు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా పట్టుమని పదిమంది ప్రజలు కూడా వైసీపీ ఆందోళనల్లో కనిపించక పోవడమే అందుకు నిదర్శనమన్నారు. కనిపించిన కొద్దిమంది పార్టీ కార్యకర్తలు కూడా ఉదయం అటెండెన్స్‌లు వేయించుకుని జారుకోవడం జగన్, వైసీపీ దుస్థితిని ప్రజలందరికీ చూపిందని ఎద్దేవా చేశారు. శుక్రవారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జగన్ తీరుని తీవ్రంగా తప్పుబట్టారు. జగన్ అద్దం ముందు నిలబడి తనను తాను ప్రశ్నించుకోవాల్సిన విషయాలపై రోడ్లపైకి వెళ్లి ఆందోళన చేయడం వల్ల ఏం ఉపయోగమని చురకలు వేశారు.

## అమరావతికి రైల్వే లైన్‌పై సర్కార్ ఫోకస్

● అభ్యంతరాలుంటే జనవరి 16వ తేదీలోపు తెలపాలి

**అమరావతి, మహానాడు:** ఏపీలో అమరావతి రైల్వే లైన్ ఏర్పాటుపై ఏపీ సర్కార్ ఫోకస్ పెంచింది. అమరావతి కొత్త రైల్వేలైన్ ఏర్పాటుకు భూ సేకరకణ కోసం గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ప్రతిపాదిత భూ సేకరణపై ఏమైనా అభ్యంతరాలుంటే జనవరి 16వ తేదీలోపు తెలపాలని నోటిఫికేషన్లో పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు నిర్మించే నూతన రైల్వేలైను కోసం 297 ఎకరాల భూమిని సేకరించనున్నారు.







**బెంగళూరులో విద్యా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎపి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి**

# భూమి సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సదస్సులు

● ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా

**అమరావతి, మహానాడు:**
రెవిన్యూ సదస్సులకు కాలపరిమితి ఏమీ లేదని, రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యే వరకు సదస్సులను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రెవిన్యూ శాఖ (భూపరిపాలన, సర్వే సెటిల్ మెంట్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, విపత్తుల నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా వెల్లడించారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సుల ద్వారా 1.35 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కైకలూరు నియోజకవర్గ స్థాయి రెవిన్యూ సదస్సుకు సిసోడియా ప్రత్యేకంగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ రెవిన్యూ పరమైన అంశాలలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు సదస్సుల నిర్వహణతో వాటికి పూర్తి స్థాయి పరిష్కారం చూపాలని ఆదేశించారన్నారు. వాస్తవ సరిస్థితులకు భిన్నంగా పలు చోట్ల భూములను 22ఎలో పేర్కొన్న విషయం కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, వాటిని తప్పనిసరిగా సరిచేస్తామని వివరించారు. న్యాయ స్థానాల్లో ఉన్న అంశాలను రెవిన్యూ సదస్సులు పరిష్కరించబోవని సిసోడియా స్పష్టం చేశారు.

లోపభూయిష్టమైన సర్వే కారణంగా పలు గ్రామాలలో తప్పులు దొర్లాయని, వాటిని సరిచేసేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. సదస్సులలో ఇచ్చే అర్జీలకు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, ఇందుకోసం ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదని పేర్కొన్నారు. కైకలూరు శాసన సభ్యుడు కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వం నిర్వహిస్తున్న సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని వైవాక భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సంవత్సరాల తరబడి శిస్తు




చెల్లిస్తూ, అనుభవదారులుగా ఉన్నప్పటికీ వారు యజమానులు కాలేకపోతున్నారని వివరించారు. కోల్లేటి భూముల విషయంలో స్థానికుల ఆందోళనను గుర్తించాలన్నారు.

గ్రామస్తులు పలువురు తమ సమస్యలను సిసోడియా దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ కాలంలో చేపట్టిన రీసర్వే కారణంగా పలు భూములకు సంయుక్త ఎల్ పిఎంలు జారీ చేశారని, ఫలితంగా భూ యజమానుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందని ఆవేదన వక్తం చేశారు. గ్రామంలోని పట్టాభూములను గ్రామ కంఠం భూములతో కలిపి వేయటం వల్ల ఇబ్బందులు నెలకొన్నాయన్నారు.

ఏలూరు జిల్లా సంయుక్త కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఏలూరు ఆర్డీవో అంబరీష్, ముదినేపల్లి తాహాశీల్దార్ సుబానీ, ఎండీవో వై రామకృష్ణ, ఏలూరు డిఐఎస్ టివివిఎస్ రమణ, మండల సర్వేసర్ రాజశేఖర్ రెడ్డి, గుడివాడ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చళ్ళగుళ్ల శోభనాధ్రి చౌదరి, పెదపాలపర్రు గ్రామ సర్పంచ్ ఘంటా రాకేష్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హెూంమంత్రి ఇలాకాలో మెగా జాబ్ మేళా

● 1000కి పైగా ఉద్యోగాలిచ్చేందుకు తరలివస్తోన్న టాప్ -50 కంపెనీలు
● పాయకరావుపేటలో జరిగే మేళాకు భారీగా రిజిస్ట్రేషన్

**అమరావతి:** హెూంమంత్రి ఇలాకాలో శనివారం మెగా జాబ్ మేళా జరగనుంది. యువతకు 1000కి పైగా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు టాప్-50 కంపెనీలు తరలివస్తున్నట్లు హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. తన సొంత నియోజకవర్గం పాయకరావు పేట స్పేసెస్ డిగ్రీ కాలేజీలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను సద్వినియోగపరచుకోవాలని హెూంమంత్రి అనిత పిలుపునిచ్చారు.

ఏపీలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలందించాలన్న లక్ష్యంతో చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం సంకల్పించుకున్నట్లు హెూం మంత్రి స్పష్టం చేశారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 9గం.లకు ప్రారంభమయ్యే



మెగా జాబ్ మేళాలో ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నట్లు తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ వరకూ ఏ అర్హత ఉన్నా ఈ మెగాజాబ్ మేళాలో పాల్గొని తగిన ఉద్యోగాలకు ప్రయత్నించవచ్చని హెూంమంత్రి స్పష్టం చేశారు.

# బడ్జెట్‌లో మధ్యతరగతి వారికి భారీ ఉపశమనం?

(వాసు)

మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. 2025 బడ్జెట్‌లో ఆదాయపు పన్ను తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఇది లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. వారి టేక్ హెూమ్ ఆదాయం పెరుగుతుంది. దీంతో వారికి ఎంతో ఉపశమనం కలిగించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది..

మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం నుంచి పెద్ద ఊరట లభించనుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం వార్షిక ఆదాయంపై రూ.15 లక్షల వరకు పన్ను బాధ్యతను తగ్గించవచ్చని నివేదికలు ఉన్నాయి. 1 ఫిబ్రవరి 2025న సమర్పించే రాబోయే బడ్జెట్‌లో దీనిని ప్రకటించవచ్చని భావిస్తున్నారు. మందగిస్తున్న ఆర్థిక వ్యవస్థ, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మధ్య వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ ప్రతిపాదన లక్ష్యం.

2020 పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ. 3 లక్షల నుండి రూ. 15 లక్షల వరకు 5-20 శాతం మధ్య పన్ను విధిస్తున్నారు. అయితే దీని కంటే ఎక్కువ సంపాదించే వ్యక్తులపై 30 శాతం పన్ను విధిస్తారు.

కొత్త పన్ను విధానం ప్రకారం.. రూ. 3 లక్షల వరకు ఆదాయంపై 0 శాతం పన్ను విధిస్తున్నారు.

- 3-7 లక్షల ఆదాయంపై 5 శాతం పన్ను.
- 7-10 లక్షల ఆదాయంపై 10 శాతం పన్ను.
- 10-12 లక్షల ఆదాయంపై 15 శాతం పన్ను.
- 12-15 లక్షల ఆదాయంపై 20 శాతం పన్ను.
- 15 లక్షలు, అంతకంటే ఎక్కువ ఆదాయం 30 శాతం పన్ను విధిస్తున్నారు.

నివేదిక ప్రకారం, జూలై-సెప్టెంబర్ 2024లో భారతదేశ జిడిపి వృద్ధి ఏడు త్రైమాసికాల్లో అత్యంత



బలహీనంగా ఉంది. అదే సమయంలో ఆహార ద్రవ్యోల్బణం పట్టణ గృహాల ఆదాయంపై ఒత్తిడిని పెంచింది. వాహనాలు, గృహెూపకరణాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల డిమాండ్‌ను ప్రభావితం చేస్తుంది.

అయితే ఆదాయపు పన్ను రేట్లలో ప్రభుత్వం ఎలాంటి కోత పెట్టనుందనేది ఇంకా నిర్ణయించలేదు. ప్రస్తుతం ఈ అంశం ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో చర్చనీయాంశమైంది. ఆదాయపు పన్ను రేట్ల కోత వల్ల ఖజానాకు ఎంత నష్టం వాటిల్లుతుందని అంచనా వేస్తున్నారు? ఆదాయపు పన్ను తగ్గింపు కారణంగా, ప్రజలు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవాలనుకుంటున్నారు. ఇది పాత పన్ను విధానం కంటే సులభం.

నివేదిక ప్రకారం, పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అధిక జీవన వ్యయం, జీతాలు నామమాత్రంగా పెరగడం వల్ల తరచుగా ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఆదాయపు పన్నును తగ్గించడం ద్వారా వారి చేతికి ఎక్కువ డబ్బు వస్తుందని, దీంతో వారికి ఎంతో ఉపశమనంగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. ఇది వ్యక్తిగత ఖర్చులను మెరుగుపరచడమే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. వార్షిక ఆదాయం రూ. 15 లక్షల వరకు ఉన్న వ్యక్తులకు ఈ మార్పు ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తుందని అంచనా.



## ఏపీ బాలికకు బాల పురస్కారం

**న్యూఢిల్లీ:** వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబర్చిన 17 మంది బాలలకు 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్' ల ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. ఈ పురస్కారాలను అందుకున్న వారిలో 10 మంది బాలికలు, ఏడుగురు బాలురు ఉన్నారు. దేశంలోని 14 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వీరిని ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన జెస్సీ రాజు క్రీడా విభాగంలో ఈ పురస్కారం దక్కింది.

## ఏపీలో భూముల విలువ పెంపు
# నిర్ణయం వాయిదా

**అమరావతి, మహానాడు:** ఏపీలో రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలను జనవరి 1నుంచి 10-20 శాతం పెంచాలన్న నిర్ణయంపై కూటమి ప్రభుత్వం పునరాలోచనలో పడింది. దీనిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తుండటంతో అమలును వాయిదా వేసింది. ఈ అంశంపై మరోసారి సమగ్రంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ఈ నెల 30న మంగళగిరిలోని సీసీఎల్ఏ కార్యాలయంలో జోనల్ రెవెన్యూ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.



## అర్ధవీడు మండలంలో చిరుత!

**ప్రకాశం, మహానాడు:** అర్ధవీడు మండలంలోని మొహిద్దీన్ పురం గ్రామం నుండి నాగులవరం గ్రామం రోడ్డులో గురువారం నాడు రాత్రి 11 గంటల ప్రాంతంలో టైగర్ చిరుత సంచరించడం



కలకలం రేపుతోంది. కంభం నుండి అర్ధవీడుకు ముగ్గురు వ్యక్తులు కారులో వెళ్తుండగా మొహిద్దీన్ పురం సమీపంలో ఓ చిరుత అటుగా వెళ్లడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే సమీపంలో ఉన్న గొర్రెల కాపరులను హెచ్చరించి ఫారెస్ట్ అధికారులకు సమాచారమిచ్చారు. చిరుత సంచరిస్తుండటంతో మండల వాసులు భయాందోళనలకు గురవుతున్నారు.

# మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక సంస్కర్త

● రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ చిన్నారెడ్డి

**హైదరాబాద్:** అనారోగ్యంతో న్యూఢిల్లీ ఎయిమ్స్‌లో మృతి చెందిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు రాష్ట్ర ప్రణాళికా




సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్, ప్రజావాణి అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ఏర్పాటుచేసిన సంతాప కార్యక్రమంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి చిన్నారెడ్డి, దివ్య, సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 28, డిసెంబర్ 2024





హైదారాబాద్ లోని ఫుట్ వేర్ డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఇన్విట్యూట్ (భారత ప్రభుత్వ సంస్థ)ను శుక్రవారం ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు సందర్శించారు. ఎం.డి. డాక్టర్ నరసింహ తేజ్ లోహిత్ రెడ్డి ని కలిసి సంస్థకు సంబంధించిన అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎఫ్‌డీడీఐ దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో ఉంది. ఇవి ఫుట్ వేర్, ఫ్యాషన్ టెక్నాలజీలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అత్యున్నత విద్యను అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్ కూడా ఎఫ్.డి.డి.ఐ.ని తీసుకురావడానికి సాధ్యాసాధ్యాల గురించి చర్చించారు.

# యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధికి చర్యలు

- అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సాధించేందుకు ప్రణాళికలు
- పారిశ్రామిక అవసరాల మేరకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు
- గ్రామీణ యువత ఉపాధి కోసం సెంచూరియన్ వర్సిటీతో ఒప్పందం
- మంత్రి లోకేష్ చొరవతో వేగవంతమైన స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ

**అమరావతి, మహానాడు:** సాంకేతికంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి అవకాశాలు సాధ్యమని గుర్తించిన రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్... ఇందుకోసం గత ఆరునెలలుగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అయిదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ అమలుకు ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా శాయశక్తులా కృషిచేస్తున్నారు. విద్యతోపాటు యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టారు. దేశంలోనే తొలిసారిగా స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు స్వయం ఉపాధి-ఆధారిత నైపుణ్య కార్యక్రమాలను అభివృద్ధి చేసి తద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఇటీవల సెంచూరియన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనిద్వారా దుస్తుల తయారీ, ఆటో విడిభాగాలు, డ్రాగన్ ఫ్రూట్ సాగు, స్మార్ట్ వ్యవసాయం,డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాలలో ఎంటర్ ప్రైజ్ క్లస్టర్‌లను ఏర్పాటుచేసి ఆయారంగాల్లో వృత్తినైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు.

అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇప్పించి, విదేశాల్లో సైతం ఉద్యోగాలు కల్పించేలా ఇటీవల 2కామ్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ సహకారంతో సీడాప్ ద్వారా అమలుచేస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన (డిడియుజికెవై) లక్ష్యానికి అనుగుణంగా ఎంప్లాయ్ మెంట్ ఓరియంటెడ్ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్, వీసా సపోర్టు కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ వృత్తివిద్య కళాశాలల్లో విద్యాభ్యాసం పూర్తిచేసి బయటకువెళ్లే ఏ ఒక్క విద్యార్థి నిరుద్యోగిగా ఉండరాదన్న సంకల్పంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.

## స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం

రాష్ట్రానికి పెద్దఎత్తున తరలిస్తున్న పరిశ్రమల అవసరాలను గుర్తించి అందుకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తొలివిడతగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం, తుళ్లూరు మండలాల్లోని 1.12 లక్షల గృహాలు, 2.77 లక్షల మంది నివాసితులకు సంబంధించిన నైపుణ్యగణన పూర్తయింది. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రారంభించి, ఆరునెలల్లో పూర్తిచేసేలా ఏర్పాట్లు చేశారు. డీడీయుజీకేవై పథకం కింద 6,035 మంది అభ్యర్థులు వృత్తిశిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఏరోస్పేస్, ఆటోమోటివ్, షిప్ బిల్డింగ్‌పై దృష్టి సారించి, 63 ఇంజినీరింగ్ కళాశాలల్లోని 2,506 మంది అభ్యర్థులకు హై-ఎండ్ డస్సాల్ట్ సిస్టమ్స్ ల్యాబ్‌లలో శిక్షణ ఇప్పించారు. వాద్వాని ఫౌండేషన్, నాస్కామ్ వంటి సంస్థల సహకారంతో 483-డిగ్రీ కాలేజీలలో టెక్నికల్, ఎంప్లాయబిలిటీ, సాఫ్ట్ స్కిల్స్‌లో 27,928 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద, 35,489 మంది సాంప్రదాయ కళాకారులకు వారి సంప్రదాయ ఉత్పత్తులు, సేవలను మెరుగుపర్చేలా శిక్షణ ఇచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా 200 స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేసి, 7,141 మంది అభ్యర్థులకు శిక్షణ అందించారు. సిఎం స్కిల్ ఎక్సలెన్స్ సెంటర్లలో సేల్స్‌ఫోర్స్, ఐబీఎం, ఒరాకిల్ వంటి సంస్థల సహకారంతో పరిశ్రమ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ కోర్సులలో 47,279 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. రాష్ట్రంలోని పార్లమెంటుకు ఒకటి ఉండేలా 25 నైపుణ్య కళాశాలలు ఏర్పాటు చేసి, 1,268 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళాలు నిర్వహించగా, 27,948 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి. రాష్ట్రంలోని 1,10,587 పాలిటెక్నిక్ విద్యార్థులు




(95%), 16,641 మంది ఐటీఐ విద్యార్థులు (83%) కోసం ఏపీఏఏఆర్ ఐడీలు ఇచ్చారు. స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ పరిధిలోని పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం 54 పాఠ్యపుస్తకాలు, 37 ల్యాబ్ మాన్యువల్‌లను ప్రచురించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం 32 యాడ్-ఆన్ స్కిల్ కోర్సులను అభివృద్ధి చేశారు.

## రాబోయే ఆరు నెలలకు రూట్ మ్యాప్

స్కిల్ డెవలప్ మెంట్ శాఖలో రాబోయే ఆరునెలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మంత్రి లోకేష్ రూట్ మ్యాప్ ఇచ్చారు. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలా శాఖాధిపతులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని పాలిటెక్నిక్, ఐటీఐ విద్యార్థులందరికీ (100%) ఏపీఏఏఆర్ ఐటీలు ఇవ్వాలి. రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. పరిశ్రమ భాగస్వామ్యంతో 200 స్కిల్ హబ్‌లలో 20,000 మంది అభ్యర్థులకు, 37 స్కిల్ కాలేజీల్లో 2,000 మంది అభ్యర్థులకు, స్కిల్ స్పోక్స్‌లో 2,000 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలి. ఎపి బిల్డింగ్, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి ఎన్ఏసీ కేంద్రాలలో 2,500 మంది కార్మికులకు శిక్షణ ఇవ్వాలి. పవర్ గ్రిడ్ సిఎస్ ఆర్ ద్వారా 150 మందికి, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ సిఎస్ఆర్ కాంపోనెంట్ కింద 30 మంది ఎన్ఏపీ కేంద్రాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. డీడీయుజీకేవై నైపుణ్యాభివృద్ధి ద్వారా 26,000 మంది అభ్యర్థులకు ఉపాధి కల్పించండి. ఇంజినీరింగ్ కళాశాలల నుండి 20,000 మంది విద్యార్థులకు సీఎం ఎక్సలెన్స్ సెంటర్‌ల ద్వారా, 25,000-డిగ్రీ విద్యార్థులకు ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్లలో, 10,000 మంది విద్యార్థులకు డసాల్ట్ సెంటర్‌లలో శిక్షణ ఇవ్వాలి. స్కిల్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కింద నర్సింగ్, కన్స్ట్రక్షన్, ఆటోమొబైల్ వంటి రంగాలలో అభ్యర్థులను రిక్రూట్ చేయడానికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను సీడాప్ ద్వారా పూర్తిచేయాలి.

ఇండో-యూరో సింక్రొనైజేషన్, 2కామ్స్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జర్మనీలో నర్సుల కోసం విదేశీ నియామకాలను సులభతరం చేయాలి. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కళాకారులకు శిక్షణ, నల్ జల్ మిత్ర పథకం కింద అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. డీఈటీ అండ్ ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా పరిశ్రమ ఆన్‌బోర్డింగ్, కమ్యూనిటీ అవగాహన కోసం పీఎం ఇంటర్న్‌షిప్ అవగాహన ప్రచారాలను ప్రారంభించాలి. రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాలను నిర్వహించి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రయోగశాలలను ఆధునీకరించడం, అప్‌గ్రేడ్ చేయడం, ఐటీఐలలో పరిశ్రమల ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలి. డిప్లొమా విద్యార్థుల కోసం ఎస్‌బీటీఈటీ ద్వారా ఆరు శాఖలకు 5వ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు, ల్యాబ్-మాన్యువల్‌లను సకాలంలో ముద్రించి, అందించాలని సూచించారు. మంత్రి లోకేష్ చొరవతో గత ఆరునెలలుగా రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి.

# చంద్ర బాదుడు భరించలేక ప్రజలు రోడ్డెక్కారు

- విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా వైయస్ ఆర్ సీపీ పోరుబాట విజయవంతం
- 2014లో చంద్రబాబు సీఎం అయ్యే నాటికి పవర్ డిస్కమ్‌ల నష్టాలు రూ.6625 కోట్లు
- చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే నాటికి ఏకంగా రూ.28,715 కోట్లకు పెరిగిన డిస్కంల నష్టాలు
- 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి డిస్కమ్‌ల అప్పులు రూ.29,552 కోట్లు
- చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే నాటికి డిస్కమ్‌ల అప్పులు రూ.86,215 కోట్లు
- చంద్రబాబు హయాంలో డిస్కమ్‌ల అప్పులు రూ.56,664 కోట్లు
- 2015-19 మధ్య చంద్రబాబు హయాంలో విద్యుత్ ఒప్పందాల్లో భారీ అవినీతి
- విండ్ పవర్‌కు గరిష్టంగా యూనిట్ రూ.4.84 చొప్పున చెల్లింపులు
- ఈ విద్యుత్ కొనుగోలు ఒప్పందాల వల్ల డిస్కంలపై రూ.52 వేల కోట్లు భారం
- సోలార్ పవర్‌కు గరిష్టంగా యూనిట్‌కు రూ.6.99 వరకు చెల్లింపులు
- దీనివల్ల డిస్కంలపై ఏకంగా రూ.37,500 కోట్లు భారం
- గణాంకాలతో వివరించిన కాకినాడ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు

**కాకినాడ:** కూటమి ప్రభుత్వం ప్రజలపై దుర్మార్గంగా మోపిన రూ.15,485 కోట్లు విద్యుత్ ఛార్జీల మోతకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఆందోళనలు విజయవంతం అయ్యాయని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ప్రకటించారు.

కాకినాడ క్యాంప్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీలపై ప్రజల్లో పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తమైందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు వైయస్ఆర్‌సీపీ పోరుబాటలో స్వచ్ఛందంగా పాల్గొని, ప్రభుత్వ నిర్ణయంపై తమ అసంతృప్తి బహిర్గతం చేశారని చెప్పారు.

మొన్న ధాన్యానికి మద్దతు ధర విషయంలోనూ, రైతు భరోసా అమలు చేసే విషయంలోనూ, ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సహాయం కింద అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ.. వైయస్ఆర్‌సీపీ జిల్లా కేంద్రాల్లో చేసిన ర్యాలీల కార్యక్రమం విజయం సాధిస్తే, ఇవాళ కరెంటు ఛార్జీల విషయంలో వైయస్సార్సీపీ పిలుపునకు పెద్ద ఎత్తున ప్రజలు స్పందించడంతో అవి కూడా గొప్పగా జరిగాయి.

పేదల ఆరోగ్యం కోసం అమలు చేసిన ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. అంబులెన్స్‌లు కూడా నడవని స్థితికి వైద్యరంగాన్ని తీసుకువచ్చాడు. కాంట్రాక్ట్, అవుట్



సోర్సింగ్ ఉద్యోగులను పెద్ద సంఖ్యలో తొలగిస్తూ వారికి కూడా చంద్రబాబు షాక్ ఇచ్చారు. సూపర్ సిక్స్ కాదు... సూపర్ షాక్ ఇస్తున్నాడు చంద్రబాబు. ఆయనకు సొంత మీడియా ఉండటమే ఆయన అదృష్టం. ఆయన చేసే ప్రతిదాన్నీ ఆహా... ఓహో అంటూ కీర్తిస్తున్నాయి. ఉచిత ఇసుక అన్నారు. పేరులోనే ఉచితం ఉంది. మద్యం ప్రియులకు కూడా చంద్రబాబు సూపర్ షాక్ ఇచ్చాడు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాడు, అన్ని బ్రాండ్ లు తక్కువ రేటుకే ఇస్తారని భావించారు. ఎవరు చంద్రబాబును నమ్మితే వారికి షాక్ తప్పడం లేదు.

సూపర్‌సిక్స్‌తో సహా, ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిన టీడీపీ కూటమి, విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మర్చి, ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబర్ బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9412.50 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ గత ప్రభుత్వం ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసి బిల్లులతో బాదేస్తున్న కూటమి ప్రభుత్వం ఇతర వర్గాలపైనా అలా పెనుభారం మోపింది. దళిత గిరిజన వాడల్లో కరెంట్ సిబ్బందిని చూసి భయభ్రాంతులకు గురి అయ్యేలా చేస్తున్నారు. కాకినాడ జిల్లాలో గిరిజనులు అర్ధరాత్రి సమయంలో ధర్నాలు చేశారు. అధికారులు వారిని బతిమిలాడుతున్న సందర్భాలు ఉన్నాయి.

కానీ నేడు ఏడు గంటల పాటు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదు. అప్రకటిత విద్యుత్ కోతలను అమలు చేస్తున్నారు. కొత్త ఉచిత విద్యుత్ కనెక్షన్ లను నిలిపివేశారు. రైతులు దరఖాస్తులు ఇస్తున్నా వాటిని కనీసం తీసుకోవడం లేదు. వెంటనే ఈ దరఖాస్తులను పరిశీలించి, ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని, తన హయాంలో పెంచిన ఛార్జీ లపైనే ఇప్పుడు జగన్ ఆందోళనకు పిలుపునిచ్చారని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. మరోవైపు వైయస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగంలో రూ.1.29 లక్షల కోట్లు నష్టాల్లో కూరుకుపోయిందంటూ కాకి లెక్కలు చెబుతూ, టీడీపీ నేతలు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో పాటు, రూ.16 వేల కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారం ఇప్పుడు పడుతోందంటూ టీడీపీ మంత్రులు అబద్ధాలు వల్లె వేస్తున్నారు.

2014-19 మధ్య జరిగిన ఒప్పందాలు చూస్తే విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో ఎవరు విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేశారో అర్థమవుతుంది. రాష్ట్రంలో 2015-19 మధ్య 3,494 మెగావాట్ల విండ్ పవర్‌కు 133 విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పీపీఏ) జరిగాయి.

2015కు ముందు గరిష్టంగా యూనిట్‌కు రూ.3.74 చెల్లిస్తే, చంద్రబాబు 2015 నుంచి యూనిట్‌కు రూ.4.84 చొప్పున చెల్లించారు. 25 ఏళ్లపాటు అమల్లో ఉండేలా జరిగిన ఆ పీపీఏల వల్ల డిస్కమ్‌లు రూ.52 వేల కోట్ల భారం మోయాల్సి వస్తోంది.

సోలార్ పవర్ విషయంలోనూ చంద్రబాబు ఇలానే చేశారు. 2015-19 మధ్య 2,400 మెగావాట్ల కోసం చంద్రబాబు 35 పీపీఏలు చేసుకున్నారు.

యూనిట్ గరిష్ట ధరరూ.6.99 మొదలు రూ.6.80 వరకు చెల్లిం చేలా ఆ ఒప్పందాలు చేసు కున్నారు. మరి ఇది అవినీతి కాదంటారా? దీని వల్ల మరో రూ.37,500 కోట్ల భారం.

చంద్రబాబు అంటేనే డైవర్షన్. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్రం చేసుకున్న ఒప్పందాల్లో లంచాల ప్రస్తావన ఉంటుందా? చంద్రబాబు యూనిట్ విద్యుత్‌కు రూ.6 చొప్పున ఒప్పందం చేసుకుంటే, జగన్ కేవలం రూ.2.49కే ఒప్పందం చేసుకుంటే ఎందులో అవినీతి జరిగినట్లు? జగన్‌గారు తనపై ఎల్లో మీడియా రాసిన అబద్ధపు కథనాలపై సుప్రీంకోర్టులో పరువు నష్టం దావా వేశారు. అయినా కూడా వారిలో మార్పు రావడం లేదు.



# నేపాల్ ఎంబసీతో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని భేటీ

- ఏపీటీడీసీ చైర్మన్ విశాఖ జిల్లా పర్యటన

**విశాఖ:** రెండురోజులు పర్యటనలో భాగంగా విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో టూరిజం ప్రాజెక్టులను సందర్శించి ఆయా యూనిట్లలో జరుగుతున్న ఆపరేషన్స్ ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఎంతో ముందు చూపుతో ఇటీవల టూరిజం నూతన పాలసీని రూపొందించారని, తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ టూరిజంని ప్రపంచ విఖ్యాతం చేసేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

విశాఖపట్నం ప్రాంతాల్లో ప్రస్తుతం ఆపరేషన్స్ లో ఉన్న యూనిట్లతోపాటు కొత్తగా పెట్టుబడిదారుల భాగస్వామ్యంతో చేపట్టబోయే నూతన ప్రాజెక్టు స్థలాలను సైతం పరిశీలించారు. వాటిని అభివృద్ధి చేయడానికి తగిన స్టేక్ హోల్డర్స్ ని ఎంపిక చేసి వారిని ఎంకరేజ్ చేస్తామని తెలిపారు. రిషికొండ బ్లూ ఫ్లాగ్‌బీచ్‌లో సౌకర్యాలు మెరుగుపరచి ఉత్తమ ప్రమాణాలతో పర్యాటకులను మరింత ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రతి యూనిట్‌ని అభివృద్ధి చేసి ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కార్పొరేషన్‌ని ముందుకు నడిపిస్తామన్నారు.



ఇందులో భాగంగా నిన్న విశాఖలో నేపాల్ ఎంబసీ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి కావాల్సిన సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్ టూరిజం కల్పిస్తుందని అలాగే ఆంధ్రప్రదేశ్ టూరిజం నేపాల్ లాంటి ఇరుగు పొరుగు దేశాలలో ప్రాచుర్యం పొందేలా కృషి చేస్తున్నామన్నారు. నేపాల్ అధికారులతో మాట్లాడి ఉభయులకు ఉపయోగపడే విధంగా కార్యచరణ రూపొందిస్తామన్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు, అనాలోచిత నిర్ణయాల ఫలితంగా రుషికొండ ప్యాలెస్ కోసం భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఆ ప్యాలెస్ ను ఎలా ఉపయోగించాలి అన్న దానిపై ప్రభుత్వం సమాలోచనలు జరుపుతుందని అన్నారు.

చైర్మన్ నిన్న ఈరోజు పర్యటించిన టూరిజం ప్రాజెక్టులలో ముఖ్యమైనవి. పెమ వెల్నెస్ సెంటర్, రిషికొండ ప్యాలెస్, రిషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్, మంగమారిపేట విశాఖ ట్రాన్స్పోర్ట్ యూనిట్, సన్ కాలేజ్ హోటల్ మేనేజ్మెంట్, ఎర్రమట్టి దిబ్బలు కంటైనర్ రెస్టారెంట్, సాగర్ నగర్ అటవీ, పర్యాటక సైట్, బే వాచ్ తొట్లకొండ, మొదలైనవి ఉన్నాయి. మంగవారిపేటలో ఉన్న 17 ఎకరాలలో బీచ్ రిసార్ట్ ఏర్పాటు, తొట్ల కొండ బీచ్‌లో వున్న 2.4 ఎకరాలతో పాటు మరో 3 ఎకరాలని అదనంగా ప్రొక్యూర్ చేసి, ఫుడ్ కోర్టు అండ్ రిసార్ట్ ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలు పరిశీలిస్తున్నామన్నారు. ఈ పర్యటనలో చైర్మన్ తో పాటు ఏపీటీడీసీ అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 28, డిసెంబర్ 2024



నరసరావుపేట మండలం యలమంద గ్రామంలో సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ ఈనెల 31న నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు తెలిపారు. ఎమ్మెల్యేతో జిల్లా అధికారులు కలిసి సీఎం హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు.



## రోజా కూతురికి అవార్డు

నైజీరియా: మాజీ మంత్రి, నటి రోజా కూతురు అన్షు మాలిక 20 ఏళ్ళ వయసులో అరుదైన అవార్డు గెలుచుకుంది. నైజీరియాలోని లాగోస్‌లో జరిగిన గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ ఫెస్టివల్‌లో "సోషల్ ఇంపాక్ట్" విభాగంలో గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ అవార్డు అందుకుంది.

## ప్రధాని మోదీ మృతి అంటూ నోరు జారిన యాంకర్

ఢిల్లీ: ప్రముఖ న్యూస్ ఛానల్ 'ఆజ్ తక్' యాంకర్ నిన్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణవార్తను ప్రస్తావిస్తూ నోరు జారారు. 'ఎయిమ్స్ వైద్యులు ఇప్పుడే ప్రకటన విడుదల చేశారు. 92 ఏళ్ల వయసులో ప్రధాని నరేంద్ర మోదీ మరణించారని వెల్లడించారు' అని ఆమె అన్నారు. అంతలోనే తప్పు తెలుసుకొని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారని తన కామెంట్ను సరిదిద్దుకున్నారు. గతంలో రూ.2వేల నోట్లలో చిప్ ఉందంటూ ఆమె వ్యాఖ్యానించారు.

## వచ్చే ఏడాదిలో 4 గ్రహణాలు.. భారత్‌లో ఒక్కటే!

వచ్చే ఏడాదిలో 4 గహణాలు ఏర్పడనున్నాయని జివాజీ అబ్జర్వేటరీ సూపరింటెండెంట్ డా. రాజేంద్ర ప్రకాశ్ గుప్తా వెల్లడించారు. 2 సూర్య గ్రహణాలు, 2 చంద్ర గ్రహణాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. అయితే భారత్‌లో కేవలం ఒక్కటే కనిపిస్తుందని తెలిపారు. సెప్టెంబరు 7 లేదా 8న ఏర్పడే చంద్రగ్రహణాన్ని భారత ప్రజలు వీక్షించే అవకాశం ఉందని చెప్పారు.



## నేడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు

● అధికారిక ప్రకటన విడుదల

న్యూఢిల్లీ, మహానాడు: దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూశారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న ఆయన ఢిల్లీ లోని ఏయిమ్స్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. అయితే, ఇప్పటికే ఆయన అంత్యక్రియలను కేంద్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లుగా ప్రకటించింది. ఈ మేరకు శనివారం అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లుగా అధికారులు అధికారిక ప్రకటనను విడుదల చేశారు. అదేవిధంగా మన్మోహన్ మృతికి సంతాప సూచికంగా ఏడు రోజులు పాటు సంతాప దినాలను ప్రకటించారు.



## వైసీపీ పాలనలో అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంపు!

● ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపాటు



గుంటూరు, మహానాడు: గత వైసీపీ ఐదేళ్ళ పాలనలో అడ్డగోలుగా అనేకసార్లు విద్యుత్ చార్జీలు పెంచిన విషయాన్ని మరచి, ఇప్పుడు తగ్గించాలని నిరసన పేరుతో డ్రామాలు ఆడుతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం "విద్యుత్ చార్జీలు పెంచారంటూ" వైసీపీ నేతలు చేస్తున్న నిరసనలను ఖండిస్తూ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు నేతృత్వంలో ఆ పార్టీ నేతలు గుజ్జనగుండ్ల విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేసి కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీద బురద చల్లటాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.ప్రజల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తూ, మొసలి కన్నీరు కారుస్తున్న వైసీపీ నేతలు వారి హయంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ. 32,000 కోట్ల రూపాయల విద్యుత్ భారం వేశారన్నారు.

### గుంటూరు ఎమ్మెల్యే పేరిట ఘరానా మోసం!

భాగ్యనగర్‌కి చెందిన రౌడీషీటర్ మాల కొండయ్య గుంటూరు ఎమ్మెల్యే గళ్లా మాధవి పేరు చెప్పుకుంటూ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల వద్ద డబ్బులు వసూలు చేశాడు. 18 లక్షలు మేర మోసం చేశాడని పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో బాధితుడు అరిఫ్ ఫిర్యాదు చేయడంతో సంఘటన వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్పందించారు.

తన పేరుతో ఎవరైనా మోసాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకు రావాలని తన కార్యాలయం లో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. నిందితునిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను ఆదేశించారు.

## విద్యుత్ చార్జీల భారం జగన్ అవినీతిలో భాగమే...

● ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపణ



చిలకలూరిపేట, మహానాడు: క్షవరం అయితే వివరం వస్తుంది అంటారు పెద్దలు... ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా జగన్ రెడ్డికి ఇంకా వివరం లేదు, తత్వం బోధపడలేదు అనేదానికి ఆయన, వైసీపీ నేతలు కార్యకర్తలు చేస్తున్న ధర్నాలు, నిరసనలే నిదర్శనం అని మాజీ మంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో అన్నారు. తనకు మాత్రమే అచ్చొచ్చే పిచ్చి చేష్టలు, చర్యలతో జగన్ మరోసారి తుగ్లక్ కి తానేమీ తీసిపోనని నిరూపించుకున్నారు. 2014-19 మధ్య విభజనానంతర రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ లో నిలిపిన చంద్రబాబు.. డిస్కమ్ లు, విద్యుత్ తయారీ సంస్థలు, ప్రజలపై ఎలాంటి భారం వేయకుండా నాణ్యమైన విద్యుత్ ను రాష్ట్రానికి అందించిన ఘనత చంద్రబాబు ది అని ప్రత్తిపాటి తెలిపారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చి రాగానే PPA (పవర్ పర్చేస్ అగ్రిమెంట్స్) ల రద్దు నిర్ణయంతో రాష్ట్ర విద్యుత్ రంగం నడ్డి విరిచేశారు.

అంతులేని తన ధనాశతో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని కుదేలు చేసింది కాక, అవినీతి చర్యలతో అమెరికా కోర్టుల్లో కూడా తన పేరు మారుమోగేలాచేశారు. మొత్తంగా రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టింది మొదలు దిగిపోయేలోపు విద్యుత్ రంగానికి, ప్రజలకు జగన్ చేసిన నష్టం అక్షరాలా రూ.1,29,503 కోట్లు. ఇందులో 2019-2024 లో పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ అప్, సర్ చార్జీల మోత, డిస్కమ్ లు, పంపిణీ సంస్థలపై పడ్డ భారం, విద్యుత్ కొనుగోళ్లలో మోసాలు, ప్రజలపై వేసిన భారాలున్నాయి అని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ జమానాలో విద్యుత్ సంస్థల అప్పులే రూ.50 వేల (49,596) కోట్లకు పెరిగాయని ఆరోపించారు.

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో RRRకు సంబంధించిన బాధితులు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్‌ని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.





పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమ లబ్ధిదారులకు అందచేత



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కొనకనమిట్ల మండలంలోని మునగపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు.



పుట్టపర్తి ఎమ్మెల్యే గృహప్రవేశానికి హాజరైన మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి



17,63,625 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



## జగన్ కుట్రలపై అప్రమత్తంగా ఉండండి!

● ప్రజలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్చరిక

అమరావతి, మహానాడు: ఎన్డీఏ కూటమికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక వైసీపీ బురద జల్లే ప్రయత్నం చేస్తోంది. చార్జీల పెంపునకు.. చంద్రబాబు ప్రభుత్వం కి ఏ సంబంధం లేదు. కమీషన్ల కోసం, స్వార్థం కోసం ఐదేళ్ల జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల తో విద్యుత్తు రంగం కుదేలైందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. జగన్ ప్రభుత్వం పెంచిన ఛార్జీలపై ఆపార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలకు దిగడం వైసీపీ ఆత్మహత్యా సదృశ్యం. ఆయన నిర్ణయాన్ని ఆయన పార్టీ దారులతోనే ఆందోళనలు చేయించడం ఎంతమేరా సమంజసమో ప్రజలు ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. తాను ఏది చెప్పినా ప్రజలు ఇంకా నమ్ముతారనే భ్రమలోనే జగన్ ఉన్నట్లు కనిపిస్తోంది.

గత పాలకులు రాష్ట్రాన్ని అన్ని విధాలా భ్రష్టు పట్టించారు. అధికారంలో ఎడాపెడా అడ్డదిడ్డంగా విద్యుత్తు కోనుగోలు చేయటం, యూనిట్ ధర రూ.5 కాదని, రూ.8 నుంచి రూ.14కు ఎలా కొనుగోలు చేశారు. జగన్ 2022, 23, 24 కి ఏపీ ఈ ఆర్ సీ అప్రూవల్ చాటున ట్రూ అప్ చార్జీలు పేరుతో పెరిగాయి. జగన్ అప్పటి పాపాలు నేడు ఇంధన సర్దుబాటు రూపంలో ప్రలజలపై భారంగా మారనున్నాయి. చంద్రబాబు నాయకత్వం లోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆ తప్పులను సరిసిద్ది రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు తీసుకెళ్ళటానికి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు కృషితో ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ జీర్ణించుకోలేక చౌకబారు ఆరోపణలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి.



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని గుజ్జనగుండ్లలో లూథరన్ చర్చి వద్ద గురువారం ఓ ఇంటిలో అగ్ని ప్రమాదం సంభవించి నష్టపోయిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం తన వంతు ఆర్థిక సహాయాన్ని,వారి కుటుంబ సభ్యులకు దుస్తులు, పిల్లలకు స్కూల్ బ్యాగ్ లను అందించారు.



కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి యూనిసెఫ్ ప్రశంసిస్తూ, లేఖను యూనిసెఫ్ రాష్ట్ర వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్ అందజేశారు.



నగరి నియోజకవర్గం పుత్తూరు లో కరెంటు చార్జీల పెంపుపై వైఎస్ఆర్సిపి నిర్వహించిన పోరుబాటలో బైక్ ర్యాలీ. బండి నడుపుతున్న మాజీ మంత్రి రోజా.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 28, డిసెంబర్ 2024



## 2024లో సీక్వెల్?
# సక్సెస్.. డిజాస్టర్?
## ఎన్ని హిట్టు? ఎన్ని ఫట్టు?

**సాధారణంగా ఏదైనా ఒక సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిస్తే.. ఆ సినిమాకు సీక్వెల్ గా మరో మూవీ తెరకెక్కిస్తున్నారు. అలా టాలీవుడ్ లో సీక్వెల్స్ ట్రెండ్ కొనసాగుతుంది. 2024లో సీక్వెల్ గా తెరకెక్కిన మూవీస్ లలో కొన్ని సినిమాలు భారీ బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలిస్తే.. మరికొన్ని డిజాస్టర్ గా నిలిచి.. ప్రొడ్యూసర్లకు భారీ నష్టాలను తెచ్చిపెట్టాయి. అలా ఈ ఏడాది (2024) సీక్వెల్ గా తెరకెక్కిన మూవీస్ ఏంటి? అందులో హిట్ మూవీస్ ఏంటి? నష్టాలు తెచ్చిన ఫ్లాప్ మూవీస్ ఏంటి? వివరాల్లోకెళ్తే..**



**మత్తు వదలరా 2:**

సంగీత దర్శకుడు ఎమ్. ఎమ్. కీరవాణి తనయుడు శ్రీ సింహ హీరోగా ఎంట్రీ ఇచ్చిన మత్తు వదలరా. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకోవడంతో ఆ సినిమాకు సీక్వెల్ గా ఐదు సంవత్సరాల తర్వాత 'మత్తు వదలరా 2' వచ్చింది. ఈ సినిమాకు రితీష్ రానా దర్శకత్వం వహించగా శ్రీ సింహ, సత్య, ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రలో నటించారు. కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా ఎలాంటి అంచనాలు లేకుండా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ, ఎవరు ఊహించని విధంగా పాజిటివ్ టాక్ సొంతం చేసుకొని బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ప్రొడ్యూసర్లకు









ఊహించని విధంగా కాసుల వర్షాన్ని కురిపించింది. మరోవైపు ఓటీటీలో కూడా రిలీజ్ అయి మంచి రెస్పాన్స్ అందుకుంది.

**టిల్లు స్క్వేర్ :**

యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ కథనాయకుడిగా తెరకెక్కిన సినిమా 'డీజే టిల్లు'. ఈ సినిమా 2022లో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు సీక్వెల్ గా తెరకెక్కిన సినిమానే 'టిల్లు స్క్వేర్'.. ఈ సినిమాలో జొన్నలగడ్డ హీరోగా నటించిన అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించింది. చిన్న సినిమాగా విడుదలైన ఈ సినిమా కూడా ఎవరు ఊహించని విధంగా పాజిటివ్ స్టాక్ సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకొని దాదాపు 125 కోట్ల కు పైగా వసూలు రాబట్టింది. ఇలా అనూహ్య విజయాన్ని అందుకోవడంతో 'డీజే టిల్లు 3' కూడా తెరకెక్కించడానికి మూవీ మేకర్స్ ప్రయత్నిస్తున్నారు అతి త్వరలో ఈ సినిమా ప్రకటన రాబోతున్నట్లు సమాచారం.

**పుష్ప 2:**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్– సుకుమార్ కాంబినేషన్లో తెరకెక్కిన సినిమా పుష్ప. మూడు సంవత్సరాల క్రితం విడుదలైన ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఎవరు ఊహించని విధంగా నార్త్ లో కూడా బ్లాక్ బస్టర్ హిట్ సాధించి బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లను వసూలు చేసింది. ఇలా భారీ విజయాన్ని అందుకోవడంతో ఆ మూవీకి సీక్వెల్ గా తెరకెక్కిన సినిమా నే ' పుష్ప 2 '. ఈ సినిమాలో అల్లు అర్జున్ హీరోగా, రష్మిక మందాన హీరోయిన్ గా, ఫహిద్ ఫజిల్ విలన్ పాత్రలో నటించారు. భారీ అంచనాల నడుమ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ అయింది. ఎవరు ఊహించని విధంగా బాక్సాఫీస్ వద్ద పుష్పరాజ్ తన రూలింగ్ ను కొనసాగిస్తున్నాడు. కేవలం మూడు రోజులలో 500 కోట్లు, వారం రోజులలో 1000 కోట్ల మార్కును, 14 రోజులలో 1500 కోట్ల మార్కును దాటి పలు పాన్ ఇండియా సినిమాల రికార్డులను బ్రేక్ చేసింది పుష్ప 2. భారతీయ సినిమా ఇండస్ట్రీలో ఆల్ టైం బిగ్గెస్ట్ హిట్టుగా నిలిచింది పుష్ప 2. ఈ బ్లాక్ బస్టర్ మూవీకి సీక్వెల్ గా పుష్ప 3.. పుష్ప ది రాంపేజ్ మూవీ తెరకెక్కబోతున్నట్లు సమాచారం.

**ఫ్లాప్‌లు**

ఇక, ఈ ఏడాది ఫ్లాప్ సీక్వెల్ సినిమాల విషయానికి వస్తే..

డబుల్ ఇస్మార్ట్ : పూరి జగన్నాథ్ – రామ్ పోతినేని కాంబినేషన్లో తెరకెక్కిన 'ఇస్మార్ట్ శంకర్' సీక్వెల్ గా తెరకెక్కిన సినిమా నే 'డబుల్ ఇస్మార్ట్'. ఎన్నో అంచనాల మధ్య పాన్ ఇండియా మూవీ గా విడుదలైన ఈ సినిమా తీవ్ర నిరాశ మిగిల్చింది. ప్రొడ్యూసర్లకు ఘోర పరాజయాన్ని మిగిలించిందనే చెప్పాలి.


ప్రతినిధి 2: రానా రోహిత్ హీరోగా రాజకీయ నేపథ్యంతో తెరకెక్కిన సినిమా 'ప్రతినిధి 2'. ఆయన గతంలో నటించిన ప్రతినిధికి ఇది సీక్వెల్. ఈ సినిమాను పాత్రికేయుడు మూర్తి తెరకెక్కించారు. ఎన్నో అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా భారీ డిజాస్టర్ ను మూటగట్టుకుంది.

అలాగే యాత్ర 2, గీతాంజలి 2, ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన భామ కలాపం 2 వంటి సినిమాలు సీక్వెల్స్ గా తెరకెక్కాయి. ఎన్నో అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నిరాశ మిగిల్చాయి.



ఇక జై హనుమాన్, హిట్ 3, అఖండ 2:తాండవం, దేవర 2, కల్కి 2, సలార్ 2, పొలిమేర 3, కార్తికేయ 3, ఆదిత్య 999, బింబిసారా 2, శతమానం భవతి 2, ఫలక్నామా దాస్ 2, ఈ నగరానికి ఏమైంది 2, మంగళవారం 2 వంటి సినిమాలు రాబోతున్నాయి.

ఈ సినిమాలపై అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. మరి వచ్చే ఏడాది రిలీజ్ కాబోతున్న ఈ సీక్వెల్స్ ప్రేక్షకులను ఎలా అలరిస్తాయో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి కలెక్షన్స్ వసూలు చేస్తాయో వేచి చూడాల్సిందే. ఈ ఏడాది విడుదలైన సీక్వెల్స్‌లలో మాత్రం మిశ్రమ స్పందన వచ్చిందని చెప్పాలి.





## 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'కు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది- అనన్య నాగళ్ల

వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, రవితేజ మహాదాస్యం ప్రధాన పాత్రల్లో నటించిన థ్రిల్లింగ్ బ్లాక్ బస్టర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేశారు. డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అందరినీ అలరించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'కు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమాని సపోర్ట్ చేసిన ఆడియన్స్ కి థాంక్ యూ. మూవీ చూసిన ప్రేక్షకులు మంచి సినిమా, సీట్ ఎడ్జ్ థ్రిల్ అని చెప్పడం హ్యాపీగా వుంది. సక్సెస్ మీట్ లో హీరోయిన్ అనన్య నాగళ్ల మాటాడుతూ..అందరికీ నమస్కారం. శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ కు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమాతో పాటు నా పాత్రకు కూడా అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాలు ఒకెత్తు.. ఇందులో చేసిన రోల్ మరో ఎత్తనే రెస్పాన్స్ రావడం చాలా హ్యాపీగా వుంది. కొత్త ప్రయత్నం చేస్తే తెలుగు ఆడియన్స్ సపోర్ట్ చేస్తారని మరోసారి ఈ సినిమాతో రుజువైయింది. మంచి థ్రిల్ ఇచ్చే ఫిల్మ్ ఇది. చుసిన ఆడియన్స్ సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అంటున్నారు. మన రూట్స్ తో పాటు థ్రిల్ ఇచ్చే సినిమా ఇది. ఈ హాలీడేస్ లో ఫ్యామిలీస్ తో కలసి సినిమా చూడండి. తప్పకుండా థ్రిల్ అవుతారు' అన్నారు.


## 'స్నాక్ స్టర్'కు బ్రాండ్ అంబాసిడర్‌గా దుల్కర్



ప్రముఖ ఫౌల్ట్రీ సంస్థ స్నేహా చికెన్ నుంచి స్నాక్ స్టర్ పేరుతో రెడీ టు కుక్ స్నాక్స్ రిలీజ్ చేశారు. చికెన్ సమోసా, కబాబ్స్, చికెన్ నగ్గెట్స్, ఫ్రెంచ్ ఫ్రైస్, బర్గర్..ఇలా అనేక వెరైటీల్లో ఈ స్నాక్స్ అందుబాటులోకి వచ్చాయి. స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ స్నాక్ స్టర్ రెడీ టు కుక్ స్నాక్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. పార్టీ ఏదైనా స్నేహా చికెన్ స్నాక్ స్టర్ స్నాక్స్ ఆ పార్టీ సందడిని రెట్టింపు చేయనున్నాయి. అలాగే స్కూల్ కిడ్స్ కు ఈవినింగ్ బెస్ట్ స్నాక్స్ గా పిల్లలు ఇష్టంగా తినేలా వీటిని తయారు చేశారు.


## దూరదర్శిని చూసిన అందరూ ఇది నా కథ అనుకుంటారు: హీరో సువిక్షిత్

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శిని'. 'కలిపింది ఇద్దరిని' అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రం టైటిల్ టీజర్‌ను గురువారం ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సువిక్షిత్ మాట్లాడుతూ " 1990వ నేపథ్యంలో నడిచే కథ. అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది. బ్యాక్‌డ్రాప్‌కు తగ్గ నటీనటులతో, లోకేషన్స్‌తో ఎంతో సహజంగా తెరకెక్కించిన సినిమా ఇది. ఈ సినిమా కోసం అందరం ఎంతో రీసెర్చ్ చేసి ఎంతో డిటైల్డ్‌గా దర్శకుడు చిత్రాన్ని రూపొందించాడు. ఈ సినిమాలో ఉన్న ఎమోషనే ఈ చిత్రంలోని ప్లస్ పాయింట్. సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఇది నా కథ అనుకుంటారు.



అందరూ ఎంతోగా కనెక్ట్ అవుతారు. తప్పకుండా చిత్రాన్ని అందరూ ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు" అన్నారు. ఈ సమావేశంలో దర్శకుడు కార్తియక కొమ్మి, తిరుపతి రెడ్డి, నారాయణ, కొరియోగ్రాఫర్ సునీల్ పొన్నం, బాలారాజు, తేజ, పాండు, జెమిని సురేష్, గీతిక, డీఓపీ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## టాలీవుడ్‌లో తమన్నా గ్రాఫ్ పడిపోయిందా?



తమన్నా నెక్స్‌ట్ ఇయర్ తో తన రెండు దశాబ్దాల సినీ కెరీర్ పూర్తి చేసుకోబోతుంది. ఈ 20 ఏళ్లలో ఎన్నో సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తుంది అమ్మడు. తమన్నా సినిమాలో ఉంది అంటే అటు గ్లామర్, ఇటు పాత్రకు తగిన అభినయం రెండు కూడా కవర్ అవుతాయి. సినిమాల పరంగా తనకు ఛాన్స్ వచ్చిన ఎలాంటి ఆఫర్ ని కూడా వదలకుండా చేస్తూ వచ్చింది తమన్నా. సినిమాలో హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లో కూడా తన టాలెంట్ చూపించింది. స్టార్స్ నుంచి యువ హీరోల దాకా తమన్నా నటిస్తూ వచ్చింది. సౌత్ లో స్టార్ రేంజ్ వచ్చాక బాలీవుడ్ వెళ్లి అక్కడ కూడా తన దూకుడు చూపించింది తమన్నా. అయినా కూడా ఇటు తెలుగు సినిమాలను మాత్రం వదలకుండా చేస్తూ వచ్చింది. ఏడాదికి ఒకటి రెండు సినిమాలు చేస్తూ ఆడియన్స్ కి టచ్ లో ఉంటూ వచ్చిన తమన్నా కెరీర్‌లో హై మూమెంట్స్ అన్నీ పూర్తైనట్టుగానే భావిస్తుంది. ఈ మధ్య బాలీవుడ్ లో ఎక్కువగా వెబ్ సీరీస్ చేస్తున్న తమన్నా అక్కడ కాస్త తన గ్లామర్ అడ్డుగోడలు తొలగించినట్టు అనిపించింది. బీ టౌన్ ఆడియన్స్ ని తన బుట్టలో వేసుకునే ప్రయత్నంలో తమన్నా చేసిన ప్రయత్నాలు ఆమెకు బాగానే వర్క్ అవుట్ అయినట్టే ఉన్నాయి. ఐతే తెలుగులో మాత్రం తమన్నా గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. లాస్ట్ ఇయర్ భోళా శంకర్ చేసిన తమన్నా ఈ ఇయర్ తెలుగులో ఒక్క సినిమా చేయలేదు. ఐతే ప్రస్తుతం ఓదెల 2 తో మరో పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తుంది. తమన్నా ఇప్పటికీ తనకు తగిన పాత్ర ఇస్తే అదరగొట్టేస్తా అని అంటుంది. ఐతే రోజుకొక కొత్త హీరోయిన్ ఎంట్రీ ఇస్తున్న ఈ టైంలో మళ్లీ పాత అందాలనే చూడాలని ఆడియన్స్ కోరుకోరు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144